News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK చంద్ర కాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :156 | ఖమ్మం | బుధవారం, జూలై 24, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

BUDGET
2024

నవ.. యువ.. పథం


మొత్తం బడ్జెట్ (రూ.కోట్లలో..) 48,20,512

రెవెన్యూ వసూళ్లు 31,29,200

రెవెన్యూ వ్యయం 37,09,401

మూలధన వసూళ్లు 16,91,312

మూలధన వ్యయం 11,11,111

- రూ.2.66 లక్షల కోట్లతో గ్రామాలకు పట్టం
- ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి రూ.2 లక్షల కోట్లు
- రూ.10 లక్షలలోపు స్వదేశీ విద్యా రుణాలపై 3% వడ్డీ రాయితీ
- మౌలిక వసతులకు ఆకర్షణీయ రుణాలు
- మొబైళ్లు, బంగారంపై సుంకాల తగ్గింపు
- రూ.48.20 లక్షల కోట్లతో నిర్మలమ్మ పద్దు
- విపక్షాల పెదవి విరుపు

వివరాలు 2లో..

తొమ్మిది ప్రాధాన్యాంశాలు.. పేదలు, రైతులు, యువత, మహిళల అభ్యున్నతే లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

మన ప్రతిపాదనలకు కేంద్రం ఆమోదం తెలిపింది. ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లకు కృతజ్ఞతలు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన దశలో.. కేంద్రం చేసిన ఈ సాయం ఎంతో ఉపయోగపడుతుంది. ఏ రూపేణా నిధులొచ్చినా అది రాష్ట్రానికి ఎంతో మేలు చేస్తుంది. పోలవరానికి ఇంత మేర నిధులు అని బడ్జెట్‌లో పెట్టకపోయినా పూర్తి చేసే బాధ్యత తమదే అని కేంద్రం వెల్లడించడం సంతోషం. సీఎం చంద్రబాబు

వచ్చే రెండేళ్లలో కోటి మంది రైతులను ప్రకృతి వ్యవసాయం దిశగా ప్రోత్సహించనున్నాం. కూరగాయల ఉత్పత్తిని పెద్ద ఎత్తున చేపట్టేలా క్లస్టర్లను ఏర్పాటు చేస్తాం. వివిధ రకాల నేలలకు అనువైన 32 ఉద్యాన పంటలకు సంబంధించి భిన్న వాతావరణ పరిస్థితులను సమర్థంగా తట్టుకొని అత్యధిక ఫలసాయాన్ని అందించే 109 రకాల విత్తనాలను ప్రభుత్వం త్వరలో అందుబాటులోకి తీసుకురానుంది.
-కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

ఆర్థిక వ్యవస్థకు దన్ను

- ప్రధాని మోదీ

దేశాన్ని ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందించేందుకు, అభివృద్ధి దిశగా భారతావనికి పునాది వేసేందుకు బడ్జెట్ ఉపయోగపడుతుంది. యువత, వెనబడిన వర్గాలు, మహిళలు, మధ్యతరగతితో పాటు ఉత్పాదక, మౌలిక సదుపాయాల రంగాలకు ఉపయుక్తంగా ఉంటుంది.

ఇది కుర్చీ బచావో బడ్జెట్

మోదీ తన కుర్చీని కాపాడుకోవడానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇది. ఇతర రాష్ట్రాల ప్రయోజనాలను పణంగా పెట్టి... మిత్ర పక్షాల మెప్పు పొందేందుకు వరాలు కురిపించారు. సామాన్య ప్రజలకు ఎలాంటి మేలూ ఒనగూర్చలేదు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోతో పాటు గతంలో ప్రవేశపెట్టిన బడ్జెట్లలోని పలు అంశాలను కాపీ కొట్టారు. - రాహుల్‌గాంధీ

రుషికొండ ప్యాలెస్ ఎందుకు కట్టారో తెలియడంలేదు

- కొనసాగుతున్న ఏపీ అసెంబ్లీ సమావేశాలు
- నేరస్తుడు సీఎం అయితే ఎలా ఉంటుందో చూశామన్న చంద్రబాబు
- ఒక వ్యక్తి ధనదాహం వల్ల ఎక్కడ చూసినా అవినీతి నెలకొందని విమర్శలు

సీకే న్యూస్ హైదరాబాద్ : ఏపీ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సీఎం చంద్ర బాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నేరస్తుడు ముఖ్య మంత్రి అయితే ఎలా

వివరాలు 2లో..

నా కూతురును కక్షతో జైల్లో పెట్టారు..

తండ్రిగా నాకు బాధ ఉండదా?

- తాను అగ్నిపర్వతంలా ఉన్నానన్న కేసీఆర్
- తమ పార్టీకి ఎలాంటి క్లిష్టపరిస్థితులు లేవని వ్యాఖ్య
- చాలా క్లిష్ట పరిస్థితుల్లో తెలంగాణ సాధించుకున్నామన్న కేసీఆర్

వివరాలు 2లో..

క్విడ్‌ప్రోకో బడ్జెట్

- ఎన్డీయే అనేది నాయుడు, నీతీశ్ డిపెండెంట్ అలయెన్స్
- అందుకే ఆంధ్ర, బిహార్‌లకు దండిగా నిధులు కేటాయించారు
- విభజన చట్టం కింద ఏపీకి నిధులిచ్చి.. రాష్ట్రానికి ఎందుకు కేటాయించలేదు?
- తెలంగాణ అనే పదాన్నే కేంద్ర బడ్జెట్‌లో నిషేధించారు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజం

వివరాలు 2లో..

సీకే న్యూస్ హైదరాబాద్ : తెలంగాణపై కేంద్రం వివక్ష చూపిందని, ప్రధాని మోదీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ అనే

తెలంగాణకు మొండి చెయ్యే

- కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను పట్టించుకోని కేంద్రం
- 'పాలమూరు - రంగారెడ్డి'కి జాతీయ హోదా ఊసేలేదు
- గిరిజన వర్సిటీకి కేటాయింపులు లేవు
- రైల్వే కోచ్, ఉక్కు కర్మాగారం సహా విభజన హామీల సంగతి సరేసరి

వివరాలు 2లో..

ఏపీకి ఇది సరికొత్త ఉషోదయం

- కేంద్ర బడ్జెట్ లో ఏపీకి భారీ కేటాయింపులు
- నిర్మలా సీతారామన్ కు ధన్యవాదాలు తెలిపిన ఏపీ మంత్రి నారా లోకేశ్
- కలల రాష్ట్రాన్ని నిర్మించుకునే దిశగా ఇది తొలి అడుగు అని వెల్లడి

వివరాలు 2లో..

'ప్రతి పక్ష నేత హోదా'పై ఏపీ హైకోర్టును ఆశ్రయించిన జగన్

- అసెంబ్లీ ఎన్నికల్లో 11 సీట్లకే పరిమితమైన వైసీపీ
- విపక్ష హోదా కూడా దక్కని వైనం
- ప్రతిపక్ష నేత హోదా కోసం లేఖ రాసినా పట్టించుకోలేదన్న జగన్
- ప్రతిపక్ష నేత హోదా ఇచ్చేలా స్పీకర్ ను ఆదేశించాలంటూ హైకోర్టులో పిటిషన్



సీకే న్యూస్ హైదరాబాద్ : ఏపీలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసీపీకి కేవలం 11 సీట్లే వచ్చాయి. దాంతో ఆ పార్టీకి విపక్ష హోదా లభించే అవకాశాలు లేవు. అయితే, తనకు ప్రతిపక్ష నేత హోదా కల్పించాలంటూ వైసీపీ అధినేత జగన్ కోరుతుండగా... కూటమి ప్రభుత్వం నుంచి దీనిపై నిర్ణయం వెలువడలేదు. ఈ నేపథ్యంలో, జగన్ నేడు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. తనకు ప్రతిపక్ష నేత హోదా కల్పించేలా అసెంబ్లీ స్పీకర్ ను ఆదేశించాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విపక్ష నేత హోదా కోసం లేఖ రాసినా పట్టించుకోవడంలేదని జగన్ ఆరోపించారు.

రాజధానికి రాజసం

సీకే న్యూస్ హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ ప్రజలు గత సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి ఓట్లు కుమ్మరిస్తే, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో వరాల వాన కురిపించారు. ఎన్డీయే కూటమికి కనీవినీ ఎరగని విజయాన్ని అందించిన ఆంధ్రప్రదేశ్‌కు.. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం గతంలో ఏ బడ్జెట్‌లో లేని విధంగా ఒక ప్రత్యేక పేరా పెట్టి మరీ నిధులు కేటాయించింది. రాష్ట్రానికి రెండు కళ్లలాంటి అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు వెన్నుదన్నుగా నిలుస్తామని ఘనంగా ప్రకటించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ నెల 4న తొలిసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షాలను కలిసి చేసిన

వివరాలు 2లో..

- అమరావతి నిర్మాణానికి రూ.15,000 కోట్లు
- రాష్ట్రంపై వరాల జల్లు
- పోలవరం వేగంగా పూర్తి చేయడానికి సహకారం
- వెనుకబడిన 8 ఉమ్మడి జిల్లాలకు రూ.50 కోట్ల చొప్పున నిధులు
- ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక నోడ్‌లకు మౌలిక వసతుల కల్పన
- పూర్వోదయ ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్‌కు స్థానం
- కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రత్యేక పేరా పెట్టి.. నిధుల కేటాయింపు

నవ.. యువ.. పథం

పేదలు, రైతులు, యువత, మహిళల అభ్యున్నతి.. వికసిత భారత్ లక్ష్యాలుగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ రూ.48.20 లక్షల కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. కొత్త ఆదాయపు పన్ను విధానాన్ని ప్రోత్సహించేలా.. దానిని ఎంచుకున్న వారికి మాత్రం కాస్త ఊరట కల్పించారు. పాత విధానంలో ఉన్నవారికి ముఖం చాటేశారు. తగినంత ఉపాధి అవకాశాలు కల్పించలేదన్న కోపంతో గత ఎన్నికల్లో యువత భాజపాకు దూరమైందన్న విషయాన్ని గ్రహించిన ఆర్థికమంత్రి ఈసారి ఆ లోటును భర్తీచేసే ప్రయత్నం చేశారు. యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రాధాన్యమిచ్చారు. ఎంఎస్ఎంఈ రంగానికి ప్రోత్సాహకాలు ప్రకటించి ఎక్కువ మందికి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు బాటలు వేశారు. ప్రైవేటు సంస్థలు కొత్తగా ఉద్యోగాలు కల్పించినప్పుడు వారికి తొలినెల జీతం తామే చెల్లిస్తామని ప్రకటించి కొత్త సంప్రదాయానికి తెరతీశారు. రైతులపై పెట్టుబడి భారం తగ్గించే ఉద్దేశంతో కోటిమంది రైతులను ప్రకృతి సాగువైపు మళ్లించాలని నిర్ణయించారు. వీరికి చేయూతనివ్వడానికి 10 వేల జీవ ఎరువుల కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. బంగారం, మొబైళ్లపై సుంకాలు తగ్గిస్తున్నట్లు చెప్పారు. మొత్తంగా తొమ్మిది ప్రాధాన్య అంశాలను మంగళవారం పార్లమెంటు ముందుంచారు. ఆమెకు ఇది వరసగా ఏడో బడ్జెట్.

సడలిన పట్టును బిగించే యత్నం

2019 ఎన్నికల్లో భాజపా గెలిచిన 303 సీట్లు 2024 నాటికి 243కు పడిపోవడానికి దారితీసిన కారణాలనువిశ్లేషించుకొని వాటిని సరిదిద్దుకొనే దిశలో ఈసారి బడ్జెట్ తీసుకొచ్చారు. మోదీ మూడోసారి అధికారం చేపట్టడానికి చేయూతనిచ్చిన ఆంధ్రప్రదేశ్, బిహార్, ఒడిశా ప్రజల రుణం తీర్చుకొనే ప్రయత్నం చేశారు. వచ్చే ఏడాది ఎన్నికలకు వెళ్లనున్న బిహార్‌కు రూ.60,000 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. సామాజిక న్యాయాన్ని సంపూర్ణంగా సాధించాలన్న సంకల్పంతో చేనేతకారులు, స్వయం సహాయక సంఘాలు, ఎస్సీ, ఎస్టీ, మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, వీధి వ్యాపారులకు పీఎం విశ్వకర్మ, పీఎం స్వనిధి, జాతీయ జీవనోపాధి మిషన్, స్టాండప్ ఇండియాల ద్వారా మద్దతు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. దేశీయ విద్యాసంస్థల్లో చదువుకోసం తీసుకునే రూ.10 లక్షల్లోపు రుణాలపై 3% వడ్డీ రాయితీ ప్రకటించారు. వచ్చే ఐదేళ్లలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) ద్వారా పేదలకు మరో 3 కోట్ల ఇళ్లు నిర్మిస్తామని చెప్పారు.

కోటిమందికి ఇంటర్న్‌షిప్

మహిళలకు ప్రయోజనం కల్పించే పథకాలకు కొత్త పద్దులో రూ.3 లక్షల కోట్లు కేటాయించారు. గిరిజనుల సామాజిక, ఆర్థిక అభ్యున్నతి కోసం 'ప్రధానమంత్రి జన జాతీయ ఉన్నత గ్రామ అభియాన్'ను ప్రారంభించబోతున్నట్లు నిర్మల ప్రకటించారు. స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పొందుతున్నవారి వ్యాపార సామర్థ్యాలను పెంచేందుకు వీలుగా ముద్రా రుణాల పరిమితిని రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచారు. వచ్చే ఐదేళ్లలో కోటిమంది యువతకు దేశంలోని అగ్రశ్రేణి 500 కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ కల్పించి వారి ఉద్యోగ సామర్థ్యాన్ని పెంచేందుకు కొత్త పథకాన్ని ప్రకటించారు. ఇందుకోసం ఒక్కో అభ్యర్థికి నెలకు రూ.5వేల భృతి చెల్లించబోతున్నారు. దేశంలో ఐదేళ్లలో 4.1 కోట్ల మంది యువతకు ఉపాధి, నైపుణ్యం, ఇతర అవకాశాలు కల్పించడానికి రూ.2 లక్షల కోట్లు కేటాయించారు. 100 నగరాల్లో పారిశ్రామిక పార్కులు అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. వచ్చే ఐదేళ్లలో పట్టణ పేదల కోసం రూ.10 లక్షల కోట్లతో కోటి ఇళ్లు నిర్మించాలని సంకల్పించారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ.2.2 లక్షల కోట్లు సమకూర్చాలని నిర్ణయించారు. స్వయం ఉపాధిపై ఆధారపడిన వీధి వ్యాపారులకు మేలు చేసేందుకు వీలుగా ఎంపిక చేసిన నగరాల్లో వచ్చే ఐదేళ్లలో 100 వారపు సంతలు అభివృద్ధి చేయబోతున్నట్లు ప్రకటించారు.

మహిళల పేరిట ఆస్తులకు స్టాంపు డ్యూటీ తగ్గింపు

మహిళా సాధికారతను ప్రోత్సహించేందుకు వీలుగా వారి పేర్లపై రిజిష్టరయ్యే ఆస్తులపై స్టాంప్‌డ్యూటీ తగ్గించనున్నట్లు నిర్మల చెప్పారు. వ్యయ సర్దుబాటు నిధి (వయబిలిటీ గ్యాప్ ఫండ్) సమకూర్చి ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహించాలని నిర్ణయించారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన నాలుగో దశ కింద 25వేల గ్రామీణ ఆవాస ప్రాంతాలకు రహదారి అనుసంధానత కల్పించనున్నట్లు ప్రకటించారు. ఒకవైపు అప్పులు, ఆర్థిక లోటును తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తూనే మరోవైపు సామాజిక, ఆర్థిక న్యాయం చేయాలన్న పట్టుదలతో ఉన్నట్లు ఆర్థికమంత్రి ఈ బడ్జెట్ ద్వారా ప్రకటించారు.

మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దిశగా..

దేశాన్ని ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి కావాల్సిన ఉపాధి, ఉద్యోగ, మౌలిక వసతులు, నైపుణ్యం, పారిశ్రామికీకరణ లాంటి ప్రధాన అంశాలకు బడ్జెట్లో అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రధానమైన మూలధన వ్యయం కోసం ఈ ఏడాది రూ.11.11 లక్షల కోట్లు కేటాయించారు. దేశ ఆర్థిక పురోగతి ఇకపైనా కాంతులీనుతూనే ఉంటుందని నిర్మల చెప్పారు. రాష్ట్రాలూ తమ పరిధిలో మౌలిక వసతులను అభివృద్ధి చేసుకోవడానికి రూ.1.5 లక్షల కోట్ల వడ్డీరహిత రుణాలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. 2025-26 సంవత్సరంలో విత్తలోటు స్థూల జాతీయోత్పత్తిలో 4.9 శాతం ఉంటుందన్నారు. పర్యావరణానికి పెద్దపీట వేస్తూ అధునాతన 'అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్లు' నిర్మించాలని నిర్ణయించారు. పరిశ్రమల నుంచి వెలువడే కర్బన ఉద్గారాలను తగ్గించేందుకూ లక్ష్యాలు నిర్దేశించారు. బడ్జెట్ అన్నివర్గాలకు మేలు చేసేలా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. విపక్షాలు మాత్రం ఈ కేటాయింపులపై పెదవి విరిచాయి.

ధరలు తగ్గేవి..

దిగుమతి చేసుకున్న మొబైల్ ఫోన్లు
సెల్‌ఫోన్ ఛార్జర్లు
బంగారం, వెండి, ప్లాటినం
క్యాన్సర్ ఔషధాలు
వైద్య పరికరాలు
తోలు వస్తువులు
రొయ్యలు, చేపల మేత
ఉక్కు, జౌళి
యంత్ర పరికరాలు

ధరలు పెరిగేవి..

టెలికం గేర్లు
పీవీసీ ఫ్లెక్స్ బ్యానర్లు
సోలార్ మాడ్యూళ్ల తయారీలో వినియోగించే సోలార్ గ్లాస్
అమోనియం నైట్రేట్
నాన్ బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ ఉత్పత్తులు

తెలంగాణకు మొండి చెయ్యే

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలకు కేంద్ర బడ్జెట్‌లో నిధులు దక్కలేదు. పలు ప్రాజెక్టులు, పథకాలకు నిధులివ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా దిల్లీ వెళ్లి ప్రధాని మోదీకి వినతిపత్రం సైతం ఇచ్చారు. రాష్ట్ర ఆర్థికశాఖ కేంద్రానికి విడిగా వివరాలను కూడా పంపింది. అయినా ప్రధాన ప్రాజెక్టులకు నిధులేవీ పెద్దగా రాలేదు. తెలంగాణ ఏర్పడిన తరవాత తొలిసారి రాష్ట్రం నుంచి భాజపా తరఫున 8 మంది లోక్‌సభకు ఎంపికయ్యారు. వారి నుంచి ఇద్దరికి కేంద్ర మంత్రివర్గంలో స్థానం దక్కింది. ఈ నేపథ్యంలో ఈసారైనా నిధులు ఆశించిన స్థాయిలో దక్కుతాయని రాష్ట్ర ప్రభుత్వం ఎదురుచూసింది. కేంద్ర బడ్జెట్ కేటాయింపులను బట్టే రాష్ట్ర బడ్జెట్‌ను ఖరారు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత మూడేళ్లుగా కేంద్రం నుంచి గ్రాంట్ల పద్దు కింద పూర్తిస్థాయిలో నిధులు రాక తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఇటీవల ప్రధాని మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్ర పథకాల ద్వారా అన్ని రాష్ట్రాలకు జనాభా నిష్పత్తిలో నిధులు కేటాయించాలని సైతం కోరారు. కానీ అలా రావడం లేదు. ఉదాహరణకు గతేడాది(2023-24)లో అన్ని రాష్ట్రాలకు కలిపి కేంద్ర ప్రాయోజిత పథకాల(సీఎస్ఎస్) కింద రూ.4.60 లక్షల కోట్లను కేంద్రం విడుదల చేయగా తెలంగాణకు కేవలం 1.4 శాతం(రూ.6,577 కోట్లు) మాత్రమే వచ్చినట్లు రాష్ట్ర ఆర్థికశాఖ తెలిపింది. కానీ జనాభా ప్రాతిపదికన 3 శాతం కింద దాదాపు రూ.14 వేల కోట్లు రావాలని అంచనా. గతేడాది రాష్ట్ర బడ్జెట్‌లో రూ.41,259 కోట్లు కేంద్రం నుంచి గ్రాంట్లుగా వస్తాయని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. చివరికి అందులో రూ.9,729 కోట్లు రావడంతో పలు శాఖల్లో అనుకున్న విధంగా నిధులు విడుదల కాలేదు. ఈసారి అలా జరగకుండా కేంద్రం నుంచి ఎన్ని నిధులు వస్తాయనే పక్కా అంచనాలతో రాష్ట్ర బడ్జెట్‌ను రూపొందించాలని ప్రభుత్వం కసరత్తు చేసింది. కేంద్ర బడ్జెట్‌ను పరిశీలిస్తే రాష్ట్ర ప్రాజెక్టులు, సంస్థలు, పథకాలకు నిధులేమీ పెద్దగా కేటాయించలేదని ఆర్థికశాఖ వర్గాలు తెలిపాయి. హైదరాబాద్ చుట్టూ ప్రాంతీయ వలయ రహదారికి, హైదరాబాద్‌లో మెట్రో రైలు రెండోదశ ప్రాజెక్టుకు, మూసీ రివర్ అర్బన్ ఫ్రంట్ ప్రాజెక్టుకు... ఇలా ఎన్నింటికో సాయం కోసం కేంద్రానికి ప్రతిపాదనలను సమర్పించినా వాటిలో ఏ ప్రాజెక్టుకూ భారీగా నిధులు దక్కలేదని రాష్ట్ర అధికారులు వివరించారు.

ఎదురు చూపులే...

దాదాపు పదేళ్లుగా విభజన హామీల అమలు కోసం ఎదురుచూస్తున్న తెలంగాణకు ఈ సారి కేంద్ర బడ్జెట్‌లోనూ నిరాశే మిగిలింది. భారీగా యువతకు అవకాశాలు ఉండే కాజీపేట రైల్వేకోచ్‌ల కర్మాగారం, బయ్యారం ఉక్కు కర్మాగారం వంటి పెద్ద ప్రాజెక్టులను విభజన చట్టంలోని 13వ షెడ్యూలులోని పదో అంశంగా చేర్చారు. వాటికి కేంద్రం కరుణిస్తుందని ఆది నుంచి యువత ఎదురుచూస్తోంది. కానీ ఈసారీ మంజూరు కాలేదు. కోచ్‌ల కర్మాగారానికి అవసరమైన భూమి అందుబాటులో ఉంది. కాజీపేటలో రైల్వే జంక్షన్ ఉంది. ఇలా ఎన్నో సానుకూలతలున్నా కేంద్ర ప్రభుత్వం నుంచి స్పందన లేదు. ఆచరణ సాధ్యం కాదని కేంద్రం ఆది నుంచి వాదిస్తోంది. మరోవైపు ఈ మధ్యకాలంలోనే కోచ్‌ల కర్మాగారాన్ని గుజరాత్‌లో ఏర్పాటు చేసింది.

విశాఖ ఉక్కు కర్మాగారంతో పోల్చితే తక్కువ దూరంలో బొగ్గుగనులు ఉండి, ఇతరత్రా అనుకూలతలున్నా బయ్యారంలో ఉక్కు కర్మాగారాన్ని కేంద్రం ఇవ్వడం లేదు. ఏజెన్సీ ప్రాంతంలో కర్మాగారం ఏర్పాటు చేయడం వల్ల ఆరు జిల్లాలకు ప్రయోజనం చేకూరేది. బయ్యారానికి సమీపంలో ఉన్న ఛత్తీస్‌గఢ్‌లోని గనులను గుజరాత్‌లోని ఉక్కు కర్మాగారానికి కేటాయించింది. ప్రస్తుతం కిషన్‌రెడ్డి గనుల శాఖ మంత్రి కావడంతో ఈసారి బడ్జెట్‌లో దాని మంజూరుకు ఆటంకాలు తొలగిపోతాయని అందరూ భావించినా సాకారం కాలేదు. తెలంగాణలో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలో హామీ ఇచ్చి... చివరికి లోక్‌సభ ఎన్నికలకు ముందు గత డిసెంబరులో దానికి సంబంధించిన బిల్లును ఆమోదించింది. విశ్వవిద్యాలయం స్థాపనకు రూ.900 కోట్లు మంజూరు కావాల్సి ఉండగా... ఆ కేటాయింపులు కూడా జరగలేదు.

తెలంగాణలో ఏదైనా ఒక సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని విభజన చట్టంలో ఉంది. దీనిని పరిగణనలోకి తీసుకొని గత భారాస ప్రభుత్వం పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని కోరింది. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా కోరారు. ఈసారీ అది మంజూరు కాలేదు.

విభజన చట్టం ప్రకారం హైదరాబాద్- వరంగల్, హైదరాబాద్-నాగ్‌పుర్ పారిశ్రామిక నడవా (కారిడార్)లను మంజూరు చేసి నిధులివ్వాలని పదేళ్లుగా రాష్ట్ర కోరుతోంది. ఈసారీ వాటిని పట్టించుకోలేదు. బెంగళూరు నడవాలో హైదరాబాద్‌ను జత చేస్తామని ప్రకటించింది. దీని వల్ల ప్రయోజనాలు పరిమితమే.

అలాగే కేంద్రం నుంచి వెనుకబడిన ప్రాంత అభివృద్ధి నిధులు రావాలి. పదేళ్లుగా విడుదల చేయడం లేదు.

2019-20 నుంచి 2023-24 సంవత్సరాలకు సంబంధించిన గ్రాంట్లు రూ.1,800 కోట్లు పెండింగులో ఉన్నాయి.

తెలంగాణలో ఏర్పాటు చేసే పరిశ్రమలకు ప్రత్యేక రాయితీలు ఇస్తామని, కొత్త పరిశ్రమలకు ఐదేళ్ల తర్వాత యంత్రాల కొనుగోలుపై పన్ను మినహాయింపులు వర్తిస్తాయని విభజన చట్టంలో చెప్పింది. ఈ లెక్కన రాష్ట్రానికి రూ.పది వేల కోట్లకు పైగా నిధులు రావాలి. కానీ ఇప్పటి వరకు ఎలాంటి నిధులు అందలేదు.

తెలంగాణకు ఉద్యాన విశ్వవిద్యాలయంపై కేంద్రం హామీ ఇచ్చినా అందుకు చొరవ చూపలేదు. దీంతో రాష్ట్ర ప్రభుత్వమే 2014 డిసెంబరు 22న కొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట తెలంగాణ ఉద్యానవన విశ్వవిద్యాలయం ప్రారంభించింది. దీనికి కేంద్రం నిధులివ్వలేదు. ఏపీలోని విశ్వవిద్యాలయం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులు రాలేదు.

రాజధానికి రాజసం

- **మొదటి పేజి తరువాయి**

విజ్ఞప్తులను దాదాపు యథాతథంగా ఆర్థిక మంత్రి బడ్జెట్‌లో చేర్చి, నిధులు కేటాయించడం విశేషం. రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం కోసం ఈ ఏడాది రూ.15 వేల కోట్లు సమకూరుస్తామని, పోలవరం ప్రాజెక్టును వేగంగా పూర్తి చేయడానికి కట్టుబడి ఉన్నామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. రాష్ట్రంలో వెనుకబడిన 8 ఉమ్మడి జిల్లాల అభివృద్ధికి నిధులు కేటాయించనున్నట్లు స్పష్టం చేశారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడటానికి ప్రధాన మద్దతుగా నిలిచిన బిహార్, ఆంధ్రప్రదేశ్‌లకు ఈ బడ్జెట్‌లో మోదీ ప్రభుత్వం పెద్దపీట వేసి, అక్కడి ప్రజల రుణం తీర్చుకొనే ప్రయత్నం చేసింది. ఈ రెండు రాష్ట్రాలకు నిర్మలా సీతారామన్ వరుసగా వరాలు ప్రకటించడంతో సభలో కలకలం రేగింది. మిగతా రాష్ట్రాలు, ప్రతిపక్షాల సభ్యులు కనుబొమ్మలు ఎగరేస్తూ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నా.. ఆర్థిక మంత్రి మాత్రం అవేమీ పట్టించుకోకుండా తనదైన శైలిలో ముందుకెళ్లారు.

విభజన చట్టం అమలుకు కట్టుబడి ఉన్నాం

'ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టాన్ని పూర్తిగా అమలు చేయడానికి మా ప్రభుత్వం నిర్దిష్టమైన ప్రయత్నాలు చేసింది. రాష్ట్రానికి రాజధాని అవసరమన్న విషయాన్ని గుర్తించి, విభిన్న అభివృద్ధి సంస్థల ద్వారా ప్రత్యేక ఆర్థిక మద్దతు అందించడానికి సహకరిస్తాం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.15 వేల కోట్లు సమకూరుస్తాం. రాబోయే సంవత్సరాల్లో అదనపు నిధులు అందిస్తాం.

ఆంధ్రప్రదేశ్‌తోపాటు అక్కడి రైతుల జీవనాడి అయిన పోలవరం సాగునీటి ప్రాజెక్టుకు ఆర్థిక వనరులు సమకూర్చడానికి, వేగంగా నిర్మాణం పూర్తి చేయడానికి మా ప్రభుత్వం సంపూర్ణంగా కట్టుబడి ఉంది. ఇది దేశ ఆహార భద్రతకూ అండగా నిలుస్తుంది.

ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం కింద పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించడానికి వీలుగా విశాఖపట్నం- చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని కొప్పర్తి నోడ్, హైదరాబాద్- బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లోని ఓర్వకల్లు నోడ్‌లకు అత్యవసర మౌలిక వసతులైన నీరు, విద్యుత్తు, రైల్వే, రహదారి కల్పనకు నిధులు అందిస్తాం. ఆర్థిక వృద్ధికి ఊతమిచ్చేందుకు అవసరమైన మూలధన వ్యయం కోసం ఈ ఏడాది అదనపు కేటాయింపులు చేస్తాం.

విభజన చట్టంలో చెప్పినట్లుగా రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్రల్లో వెనుకబడిన ప్రాంతాలకు గ్రాంట్లు అందిస్తాం.

బిహార్, ఝార?ండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లతో కూడిన దేశ తూర్పు ప్రాంత సర్వతోముఖాభివృద్ధికి పూర్వోదయ పేరుతో ఒక ప్రణాళిక రూపొందిస్తాం. దీని ద్వారా మానవవనరుల అభివృద్ధి, మౌలిక వసతులు, ఆర్థిక అవకాశాలను కల్పించి ఈ ప్రాంతాన్ని వికసిత భారత్‌కు ఇంజిన్‌గా మారుస్తాం' అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

ఒకేసారి పదేళ్ల సాయమంత!

గత పదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌కు చేసినంత సాయాన్ని కేంద్ర ప్రభుత్వం ఈ ఒక్క ఏడాదే ప్రకటించింది. ఇదివరకు ఐఐటీకి రూ.1,022, ఐఐఎస్ఈఆర్‌కు రూ.1,183 కోట్లు, గిరిజన విశ్వవిద్యాలయానికి రూ.24 కోట్లు, వ్యవసాయ విశ్వవిద్యాలయానికి రూ.135 కోట్లు, ఎయిమ్స్‌కు రూ.1,320 కోట్లు, రాజధాని నిర్మాణానికి రూ.2,500 కోట్లు, వెనుకబడిన ఏడు జిల్లాలకు రూ.1,050 కోట్లు, పోలవరం ప్రాజెక్టుకు రూ.15,146 కోట్లు కలిపి రూ.22,380 కోట్లు ఇచ్చింది. ఇప్పుడు ఈ ఒక్క ఏడాదిలోనే అమరావతికి రూ.15 వేల కోట్లు సమకూరుస్తున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. పోలవరం ప్రాజెక్టు తొలి దశ పూర్తికి అవసరమైన రూ.12,157 కోట్లు ఇవ్వడానికీ కేంద్రం సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇదివరకు వెనుకబడిన జిల్లాల జాబితాలో రాయలసీమలోని నాలుగు, ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాలు కలిపి మొత్తం ఏడు జిల్లాలకు ఏటా రూ.50 కోట్ల చొప్పున రూ.350 కోట్లు మాత్రమే సమకూర్చారు. ఇప్పుడు ప్రకాశం జిల్లాను కూడా చేర్చడంతో మరో రూ.50 కోట్లు అదనంగా లభించే అవకాశం ఉంది.

నా కూతురును కక్షతో జైల్లో పెట్టారు..

తండ్రిగా నాకు బాధ ఉండదా?

రాజకీయ కక్షతోనే తన కూతురు కవితను జైల్లో పెట్టారని... కూతురు జైల్లో ఉంటే తండ్రిగా తనకు బాధ ఉండదా? అని మాజీ సీఎం, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసీఆర్ అన్నారు. తాను అగ్నిపర్వతంలా ఉన్నానన్నారు. తమ పార్టీకి ఎలాంటి క్లిష్ట పరిస్థితులు లేవన్నారు. ఇంతకంటే ఇబ్బందికర పరిస్థితులను కూడా తాము ఎదుర్కొన్నామన్నారు. చాలా క్లిష్టపరిస్థితుల్లో తెలంగాణను సాధించుకున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ పాలనపై పట్టు సాధించలేకపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ వాళ్లు పాలనపై దృష్టి సారించకుండా బద్నాం చేసే పనిలో ఉన్నారని విమర్శలు గుప్పించారు.

బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్ వస్తారు

బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్ వస్తారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ... పార్టీ ఫిరాయింపులపై సభలో ప్రత్యేక వ్యూహంతో ముందుకు వెళతామన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచేయి చూపినందుకు తెలంగాణకు చెందిన 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ప్రధాని ఛాంబర్ వద్ద నిరసన తెలపాలన్నారు. తాము అధికారంలోకి వచ్చాక లక్షలాది ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులకు మాట ఇచ్చిన కాంగ్రెస్... ఇప్పటి వరకు చేసిందేమీ లేదన్నారు. నిరుద్యోగులకు కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచిందన్నారు. సన్నబియ్యం టెండర్లలో వందల కోట్ల రూపాయల అవినీతి జరిగిందన్నారు. అయినప్పటికీ సన్నబియ్యం టెండర్లను ఎందుకు రద్దు చేయలేదో చెప్పాలని నిలదీశారు.

ఏపీకి ఇది సరికొత్త ఉషోదయం

:కేంద్ర బడ్జెట్ లో ఏపీకి కేటాయింపులు ప్రకటించడం పట్ల రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఇవాళ్టి బడ్జెట్ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన ప్రకటనల పట్ల హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. ఈ కేటాయింపులు ఏపీ అభివృద్ధికి, సామాజిక లక్ష్యాలను అందుకోవడానికి ఎంతగానో తోడ్పడతాయని పేర్కొన్నారు.

"ఏపీకి ఇది సరికొత్త ఉషోదయం. కేంద్రం మన పోరాటాన్ని గుర్తించి పారిశ్రామికాభివృద్ధి, మౌలికసదుపాయాలు, నీటిపారుదల, మానవ వనరుల అభివృద్ధి వంటి ముఖ్యమైన రంగాలను కవర్ చేసేలా ప్రత్యేకమైన, సంపూర్ణ ప్యాకేజి ప్రకటించడం ద ఏపీ ప్రజలకు గర్వకారణం. ఈ సందర్భంగా కేంద్రం అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు ఉదారంగా సాయం ప్రకటించడం ప్రత్యేకంగా ప్రస్తావించాల్సిన విషయం.

నవ్యాంధ్రప్రదేశ్ చరిత్రలో ఇవాళ సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు. మన కలల రాష్ట్రాన్ని నిర్మించుకునే దిశగా ఇది తొలి అడుగు" అని నారా లోకేశ్ తన ట్వీట్ లో వివరించారు.

రుషికొండ ప్యాలెస్ ఎందుకు కట్టారో తెలియడంలేదు

- **మొదటి పేజి తరువాయి**

ఉంటుందో చూశామని అన్నారు. పోలీసులు కూడా అలాంటి నేరస్తుడికి సహకరించారని ఆరోపించారు. ఆ నేరస్తుడి పాలనలో సీబీఐ వాళ్లు కూడా అరెస్ట్ చేయలేక వెనక్కి వచ్చారని వెల్లడించారు. కోడికత్తి డ్రామా చూశాం, గులకరాయి డ్రామా చూశాం... కోడికత్తి డ్రామా పనిచేసింది కానీ, గులకరాయి డ్రామా పనిచేయలేదని చంద్రబాబు వ్యంగ్యం ప్రదర్శించారు.

"ఒక వ్యక్తి ధనదాహం వల్ల ఎక్కడ చూసినా అవినీతి నెలకొంది. ధనదాహంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని దోచేశారు. అన్ని రంగాల్లో దోపిడీకి పాల్పడ్డారు. లక్షల కోట్లు దోచుకున్నారు. ఒక్క మైనింగ్ లోనే రూ.20 వేల కోట్లు దోచుకున్నారు. ఇష్టారాజ్యంగా ఇసుక దోపిడీకి పాల్పడ్డారు. అవినీతి డబ్బును రాష్ట్రమంతా పంచారు. అసమర్థ నిర్ణయాలతో రాష్ట్రం ధ్వంసమైంది. రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. రాష్ట్రాన్ని పూర్తిగా అభివృద్ధికి దూరం చేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేశారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడారు. రుషికొండ ప్యాలెస్ ఎందుకు కట్టారో తెలియడంలేదు. ప్యాలెస్ ను టూరిజం కోసం ఇవ్వాలని కొందరు అంటున్నారు. నాడు ప్రజావేదిక కూల్చారు... ఆ శకలాలను కూడా తొలగించలేదు. పులివెందుల మాదిరి రాష్ట్రాన్ని తయారుచేద్దామనుకున్నారు. పైశాచిక ఘటనలకు పాల్పడతారు... తిరిగి ఆ నేరం మనపైనే వేస్తారు. బాధితులనే నిందితులుగా చేసిన ఘనత వైసీపీది. వివేకా హత్య కేసు ఎన్ని మలుపులు తిరిగిందో చూశాం. సీబీఐ వాళ్లు కూడా అరెస్ట్ చేయలేని పరిస్థితి ఈ రాష్ట్రంలో కనిపించింది. హూ కిల్డ్ బాబాయ్? అనే ప్రశ్నకు త్వరలోనే సమాధానం వస్తుంది. రాష్ట్రంలో హింసకు తావులేదు... తప్పు చేసిన వ్యక్తిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టం. ఇకపై రాష్ట్రంలో నేరస్తుల ఆటలు సాగవు. వ్యక్తిగత గొడవలను జగన్ రాజకీయం చేద్దామనుకున్నారు. అందుకే అసెంబ్లీకి రాకుండా ఢిల్లీ వెళ్లారు. నాడు సభలో నన్ను అవమానించారు. నాకు మాట్లాడేందుకు మైక్ ఇవ్వకుండా ఇబ్బందిపెట్టారు. కానీ ప్రజాక్షేత్రంలో మళ్లీ గెలిచి, అసెంబ్లీలో అడుగుపెట్టాం. వైసీపీ పాలనలో గంజాయి, డ్రగ్స్ విపరీతంగా విస్తరించాయి. డ్రగ్స్, గంజాయిని ఉక్కుపాదంతో అణచివేస్తాం. రాష్ట్రంలో నేరాలు చేయాలనుకుంటే ఊరుకునేది లేదు. శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తాం. ఎంతో వెనక్కి వెళ్లిపోయిన రాష్ట్రాన్ని పునర్ నిర్మించే బాధ్యత మాది. ఇటుక ఇటుక పేర్చుకుంటూ వస్తున్నాం. ప్రజలు మాపై పెట్టుకున్న ఆశలను తప్పకుండా నెరవేర్చుతాం. రాజధాని అమరావతి నిర్మాణం కచ్చితంగా పూర్తవుతుంది. పేదరికం లేని సమాజాన్ని చూడాలన్నదే నా లక్ష్యం... తెలుగుజాతి ప్రపంచంలో నెంబర్ వన్ గా ఉండాలనేదే నా ఆకాంక్ష. సూపర్-6 అమలులో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకంజ వేసేది లేదు. త్వరలోనే రాష్ట్ర బడ్జెట్ ను కూడా ప్రవేశపెడతాం. ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో 100 వరకు అన్న క్యాంటీన్లు నడిచేలా చూస్తాం. రాష్ట్రంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను దుర్మార్గంగా తీసుకువచ్చారు. ఒక దుర్మార్గుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుందో చెప్పడానికి ఈ చట్టమే ఉదాహరణ" అంటూ చంద్రబాబు పేర్కొన్నారు.

క్విడ్‌ప్రోకో బడ్జెట్

- **మొదటి పేజి తరువాయి**

పదాన్ని నిషేధించారని, ఆ పదాన్ని పలకడానికి కూడా కేంద్రం ఇష్టపడలేదని, వారి మనసులో ఇంత కక్ష ఉందని తెలంగాణ ప్రజలు అనుకోలేదని ఆయన పేర్కొన్నారు. పునర్విభజన చట్టాన్ని ప్రస్తావిస్తూ ఆంధ్రప్రదేశ్‌కు నిధులు కేటాయించిన ప్రభుత్వం అదే చట్టం ప్రకారం తెలంగాణకు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. ప్రధాని మోదీ తన కుర్చీని కాపాడుకొనే విధంగా బడ్జెట్ ఉందని, ఇది క్విడ్ ప్రోకో బడ్జెట్ అని విమర్శించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి రాష్ట్ర హక్కులను మోదీ వద్ద తాకట్టుపెట్టారని, ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "ఒకపక్క 2047కి వికసిత భారత్ అంటూ మరోపక్క ఈ బడ్జెట్‌లో తెలంగాణపై కేంద్రం కక్ష పూరితంగా వ్యవహరించింది. స్వయంగా నేనే ప్రధానమంత్రిని మూడుసార్లు కలిసి తెలంగాణ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరా. వివక్ష లేని, వివాదాలు లేని సత్సంబంధాలు ఉండాలని, అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశా. రాష్ట్రానికి ప్రధాని వచ్చినపుడు కలిసి అభివృద్ధి విషయంలో పెద్దన్నలా వ్యవహరించాలని చెప్పా. మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధికి, రీజినల్ రింగ్ రోడ్‌కు... ఇలా అనేక ప్రాజెక్టులకు నిధులు అడిగినా దేనికీ ఇవ్వలేదు. ఐటీఐఆర్ గురించి ప్రస్తావించలేదు. సబ్‌కా సాథ్.. సబ్ కా వికాస్ అనేదాన్ని బోగస్ నినాదంగా మార్చారు.

ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు

- సెల్యులైటీస్ అనే వ్యాధితో మంచానికి పరిమితం.
- వైద్యానికి ఇంకా ఆరు లక్షల పైగా ఖర్చు.
- దాతలు ఆదుకోవాలంటూ వేడుకోలు.

సీకే న్యూస్ వేములపల్లి జులై 23:రెక్కాడితే కానీ డొక్కాడని ఆ కుటుంబంలో మాయదారి వింత రోగం కష్టాలు తెచ్చిపెట్టింది. వివరాల్లోకి వెళ్తే వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామానికి చెందిన భారీ శివలింగం యాదవ్ ముత్తమ్మ దంపతులకు ముగ్గురు సంతానం. 2023 సంవత్సరంలో విరి పెద్ద కుమారుడు భారీ వెంకన్న యాదవ్ మూర్ఛవ్యాధితో పొలంలో పడి మరణించారు. అదే సంవత్సరం చివరి నెలలో రెండవ కుమారుడు జగన్ యాదవ్ ట్రాక్టర్ ప్రమాదంలో మరణించారు. మూడవ కుమారుడు దివ్యాంగుడు అయిన నాగరాజు తల్లిదండ్రులను పోషిస్తున్నారు. ఇద్దరు కుమారులను కోల్పోయి దిక్కు తోచని స్థితిలో ఉన్న శివలింగానికి వింత రోగం వెంటాడుతుంది. గత కొన్ని వారాలుగా సెల్యూలైటీస్ అనే వ్యాధితో బాధపడుతున్నారు. ఈ వ్యాధి రావడంతో కణజాల వ్యవస్థలో రక్త ప్రసరణ ఆగిపోయి కుడి కాలికి గాయాలు అయ్యాయి. ఈ వ్యాధితో కాలు తీసేసే పరిస్థితి ఏర్పడింది. ఈ వ్యాధి పదివేల మందిలో ఒకరికి మాత్రమే వస్తుందని డాక్టర్లు చెబుతున్నారు. అనారోగ్యంతో ఉన్న అతన్ని మిర్యాలగూడ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించగా 55వేల రూపాయలు ఖర్చు అయ్యాయి. డాక్టర్ల సూచన మేరకు చికిత్స నిమిత్తం హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయిస్తున్నారు. ఇందుకు ఒక నెలరోజుల వ్యవధిలో ఎనిమిది లక్షల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. అయినా కూడా వ్యాధి తగ్గలేదు. ఇంకా 7 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది అని వైద్యులు సూచించారు. దీంతో నిరుపేదలైన ఆ కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కూలి పనులకు వెళ్తే గాని కుటుంబ పోషణ గడవని పరిస్థితుల్లో అంత డబ్బు ఎలా సమకూర్చాలో తెలియక కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. దాతలు పాలకులు సహాయం అందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

నా భర్తను కాపాడండి.

గత కొన్ని వారాలుగా సెల్యులైటిస్ అనే వ్యాధితో నా భర్త అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఇప్పటివరకు ఎనిమిది లక్షల రూపాయలు ఖర్చు చేశాం. ఇంకా 7 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు సూచించారు. మాకు ముగ్గురు సంతానం. వీరిలో ఇద్దరు కుమారులు చనిపోయారు. మూడవ కుమారుడైన నాగరాజు దివ్యాంగుడు. చేతిలో చిల్లిగవ్వలేదు. దాతలు పాలకులు స్పందించి ఆదుకోవాలి. నా భర్తకు ప్రాణం పోయాలి.

భారీ ముత్తమ్మ, శివలింగం భార్య

దాతలు సాయం చేయాల్సిన నెంబర్లు
భారీ నాగరాజు.
ఫోన్ పే. గూగుల్ పే నెంబర్ 9000033557.
బ్యాంక్ అకౌంట్ నెంబర్: 62315789972.
ఐఎఫ్ఎస్సి కోడ్: ఎస్బిఐఎన్ 0020322.
ఎస్బిఐ (ఎడిబి) మిర్యాలగూడ బ్రాంచ్.

ఐపీఎస్ సబర్వాల్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి.

- ఎన్ పి ఆర్ డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి.
- షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు.

సీకే న్యూస్:వికలాంగులను కించపరిచే విదంగా పోస్ట్ పెట్టిన ఐఏఎస్ స్మిత సభర్వాల్ పై చట్టరిత్యా చర్య తీసుకోవాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై శరత్ కుమార్ కు ఐపీఎస్ అధికారి స్మిత సబర్వాల్ పై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శిగా పని చేస్తున్న సీనియర్ ఐఏఎస్అధికారి శ్రీ మతి స్మిత సభర్వాల్ వికలాంగులను కించపరిచే విదంగా జులై 21నాడు ట్విట్టర్ లో అంధుడిని కారు డ్రైవరుగా నియమిస్తామా? వైకల్యం ఉన్న వైద్యుడితో శస్త్రచికిత్స చేయించుకుంటామా?" అని పోస్ట్ పెట్టినారు. దీంతో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేస్తూ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఆమె పెట్టిన పోస్ట్ ఐక్య రాజ్యా సమితి హక్కుల ఒప్పంద పత్రం మరియు 2016 %రాజౌణ% చట్టంలో పేర్కొన్న సమానత్వం మరియు వికలాంగుల పట్ల వివక్షతకు పూర్తి భిన్నమైంది.వికలాంగులను కించపరిచే ఉద్దేశంతో బహిరంగంగా ఉద్దేశపూర్వకంగా అవమానించారు. వికలాంగులను అగౌరవపరిచెందుకు ప్రయత్నం చేశారు.2016 %రాజౌణ% చట్టం సెక్షన్ 34 ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాల్లో వికలాంగుల కొరకు ప్రత్యేకంగా వైకాల్యాన్ని బట్టి రిజర్వ్ పోస్టులు గుర్తించి ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ అమలు చేయాలని స్పష్టంగా ఉంది.2016 %రాజౌణ% చట్టం సెక్షన్ 92(%ూ),(దీ),(జు%) కేసు నమోదు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు ఫిర్యాదులో పేర్కొన్నారు.

ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలలో పేరుక పోయిన ప్రజ సమస్యలు పరిష్కరించాలి

- సిపిఎం ఆలేరు మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ డిమాండ్

సి కే న్యూస్ (సంపత్) జులై 23:గ్రామపంచాయతీలలో కొనసాగుతున్న ప్రత్యేక అధికారుల పాలనలలో సమస్యలు పెద్ద ఎత్తున పేరుకపోయి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వము స్పందించి తగిన నిధులు కేటాయించి గ్రామాల్లో ఉన్న మౌలిక సమస్యలను పరిష్కారం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. మంగళవారం రోజున ఆలేరు మండల పరిధిలోని శర్భనపురం, తూర్పుగూడెం, గోళనుకొండగ్రామాలలో సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆయాగ్రామాలను సందర్శించి, గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను గుర్తించడమైనది,గ్రామాలలో ప్రధానంగా పారిశుద్ధ్యం పడకవేసింది,మురుగు కాలువ లలో చెత్త, చెదారం పేరుకుపోయి దోమలు, ఈగలకు ఆవసాలుగా మురికి కాలువలు నిండిపోయినాయి,ప్రజల ఆరోగ్యం గాలికి వదిలిన ప్రత్యేక అధికారులు తక్షణమే స్పందించి గ్రామాలలో పారిశుద్ధ్యం,మురికి కాలువల నిర్మాణం ,అలాగే గ్రామాలలో అంతర్గత రహదారుల్లో గుంతలు పూడ్చి నీరు నిలువ లేకుండా చేయాలని డిమాండ్ చేశారు,అలాగే ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆయా గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలి అని డిమాండ్ చేశారు.గత ఫిబ్రవరి నుండి సర్పంచ్ పాలన ముగిసి ప్రత్యేక అధికారుల పాలన వచ్చిన తర్వాత గ్రామాలలో సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఎవరిని అడగాలనో అర్థం కాని పరిస్థితులలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.గ్రామాలలో రోజురోజుకు పేరుకుపోయిన మురికి కాలువలు, వీధిలైట్లు, మంచినీళ్ల సమస్యలు పెరుగుతున్నాయని వాటిని తక్షణం పరిష్కారం చేయాలని అధికారులను డిమాండ్ చేశారు.శర్భానాపురం గ్రామంలో 3 వ వార్డులో మురికి కాలువ నిర్మాణం చేయాలని, అలాగే శర్భనపురం , కొల్లూరు రోడ్డు బాగు చేయాలని, గ్రామంలో ఇండ్ల పై నుండి వెళుతున్న 33/11 కేవీ విద్యుత్ వైర్లను మార్చాలని, తూర్పు గూడెం గ్రామంలో 6 వ వార్డులో మురికి కాలువల నిర్మాణం చేయాలని, తూర్పు గూడెం మాటూరు మట్టి రోడ్డునుబాగు చేయాలని,తూర్పు గూడెం, కొల్లూరు మట్టి రోడ్డు ను బి టీ రోడ్డు నిర్మానం చేయాలని, గోల నుకొండ గ్రామంలో 5,6,8 వార్డులలో మురికి కాలువలు నిర్మాణం చేయాలని,గొలనుకొండ , తూర్పు గూడెం మట్టి రోడ్డు మరమ్మత్తులు చేయాలని, అనంతారం, గోలను కొండ రోడ్డు బాగు చేయాలని డిమాండ్ చేశారు.గ్రామాలలో రోజురోజుకు కోతులు,కుక్కల బెడద పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటి నివారణకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.వర్షకాలంతో దోమల బెడద పెరిగి ప్రజలు వివిధ రోగాల బారిన పడుతున్నారని గ్రామాలలో తరచుగా గడ్డి మందు, దోమల నివారణ మందు పిచికారి చేయాలని ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పై సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం స్పందించకపోతే మండల స్థాయిలో ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూద గాని సత్య రాజయ్య, కారే రాజు,బుగ్గ ఎర్రయ్య,నరేందర్, లక్ష్మి,చంద్ర కళ,సంగి రాజు,అందే అంజయ్య, యాదమ్మ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు..

వేతన జీవులను నిరాశ పరచిన కేంద్ర బడ్జెట్

- రాష్ట్రానికి నిధుల కేటాయింపు పై హర్షం.
- ఏపీ ఎన్జీజీఓ సంఘం పలమనేరు తాలూకా అధ్యక్షుడు ఆనందబాబు

పలమనేర్ నియోజకవర్గం, జూలై 22, సీకే న్యూస్.కేంద్ర ప్రభుత్వం మంగళవారం లోక్ సభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఉద్యోగ వర్గాలకు తీవ్ర నిరాశ కల్పించిందని పలమనేరు తాలూకా ఏపీఎన్జీజీఓ సంఘం అధ్యక్షులు కె.ఆనందబాబు పేర్కొన్నారు. అధికశాతం మంది ఆదాయపు పన్ను కట్టే పాత విధానంలో ఎటువంటి సవరణలు చెయ్యకుండా, తక్కువ శాతం మంది మాత్రం పన్ను కట్టే నూతన విధానంలో కొన్ని రాయితీలు కల్పించిన కేంద్ర నిర్ణయం వల్ల, ఉద్యోగ వర్గాలకు, పన్ను చెల్లింపు దారులకు ఎటువంటి ఉపశమనం కలగలేదని తెలిపారు.

అంతేకాక కోట్లాది మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరే పాత పెన్షన్ పునరుద్ధరణపై ఎటువంటి సానుకూల ప్రకటన కూడా చెయ్యకపోవడం వల్ల ఉద్యోగ వర్గాలకు తీవ్ర అసంతృప్తి కలించే బడ్జెట్ గా ఉందన్నారు. అయితే పీకల్లోతు కష్టాల్లో ఉన్న విభజిత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి విభజన హామీల అమలులో భాగంగా అమరావతి రాజధాని నిర్మాణానికి, పోలవరం ప్రాజెక్టుకు, పరిశ్రమల స్థాపనకు, వెనుక బడిన జిల్లాలకు ప్రత్యేక నిధుల కేటాయింపులుకై బడ్జెట్ లో ప్రాధాన్యం కల్పించడంపై హర్షం వెలిబుచ్చారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు సన్మానం.

- అంకిత భావాన్ని మించినది మరోటి లేదు.
- దత్తాయిపల్లి గ్రామ విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు

సి కే న్యూస్ :కేశంపేట మండలం దత్తాయి పల్లి గ్రామ పంచాయతీ విద్యార్థి విద్యార్థిని తల్లిదండ్రులు తమ గ్రామలోని పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు విద్యాబోధన చేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు అంకిత భావాన్ని మించినది మరోటి లేదని అన్నారు ఉపాధ్యాయులు టి.సంతోష్ బాబు.. మండలంలోని దత్తాయి పల్లి గ్రామంలో విధులు నిర్వహించి,బదిలీపై దూసకల్ పాఠశాలకు వెళున్నారు.ఇందులో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామస్తుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సంతోష్ బాబును సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ,,,ఉపాధ్యాయులు,ఉద్యోగులు తమ పనిపట్ల అంకితభావంతో పనిచేసినప్పుడు గుర్తింపు లభిస్తుందని వారు తెలిపారు.బదిలీపై వెళ్తున్న సంతోష్ బాబు సార్ అంకితభావంతో పనిచేశారని,మంచి ఉపాధ్యాయులుగా ఎప్పటికి అందరి మన్ననలు పొందుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రకాష్ సార్ అంగన్వాడి టీచర్ జ్యోతి,నర్సింలు,భాస్కర్,సత్యం,రాజు,గంగాపురి యాదయ్య,పెంటమ్మ,సుగుణమ్మ,కళ్ళమ్మ,వనిత, అనూష,సుకన్య,ఉమా,సుమలత,మానస,లక్ష్మమ్మ,విద్యార్థులు,తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు..

ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజలకు నష్టమే

- మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ జమ్ముల బుచ్చా రెడ్డి

సీకే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలకు ఏర్పాటుచేసిన ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని నర్సాయి పల్లి గ్రామ మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ జమ్ముల బుచ్చా రెడ్డి మంగళవారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డాడు స్పెషల్ ఆఫీసర్ పాలనలో గ్రామ పంచాయితీల పైన ప్రత్యేక పాలన ఉండడం వల్ల ప్రజలకు తీరని నష్టం కలుగుతుందని ఆయన ఆరోపించారు తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలను (సర్పంచ్) నిర్వహించాలని , ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్పంచుల కాలం ముగియడంతో గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోనీ అన్నీ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న డ్రైనేజీల సమస్యల వల్ల మురికి నీరు నేరుగా రోడ్లపై నిలిచిపోవడం వల్ల రాకపోకలకు అంతరాయం కలుగుతుందనీ పారిశుద్యం , బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడం వల్ల దోమల సంచారం పెరిగిపోయిందనీ , దీనితో డెంగు , మలేరియా , టైఫాయిడ్ లాంటి , వ్యాధులు తప్పక వస్తాయనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రస్తుతం సర్పంచులు ఉన్నట్లయితే వీటికి ఎలాంటి సమస్య ఉండదని ఆయన తెలిపారు ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఎప్పుడు వస్తున్నారో ఎప్పుడు వెళుతున్నారో కూడా తెలియట్లేదని ఎవరు కూడా గ్రామాలపై దృష్టి పెట్టట్లేదని ఈ విధంగా ఉండటం వల్ల గ్రామ ప్రజలకు నియోజకవర్గ ప్రజలకు భారీ నష్టం కలుగుతుందని ఆయన తీవ్రంగా మండిపడ్డాడు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత అధికారులు స్పందించి గ్రామాలకు వెంటనే హెల్త్ క్యాంప్ లాంటి కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు అలాగే వీలైనంత తొందరగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

ఎలక్ట్రిక్ వెహికల్ లో బొటానికల్ గార్డెన్ పరిశీలన.

- తెలంగాణ రాష్ట్ర గెడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావుతో తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 23,తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ బొటానికల్ గార్డెన్స్ లోని వివిధ ప్లాంటేషన్స్, అధునాతన అటవీ అభివృద్ధి విధానాలపై తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తో, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య మంగళవారం ఎలక్ట్రికల్ వెహికల్ పై పర్యటించి పరిశీలించారు. విశాల విస్తీర్ణంలో ఉన్న బొటానికల్ పార్కును పూర్తిస్థాయిలో పరిశీలించి, అందులో పెంచుతున్న మొక్కలు, వాటి ప్రాధాన్యతను ఫారెస్ట్ అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఫారెస్ట్ కార్పొరేషన్ ద్వారా చేపడుతున్న వివిధ పనులను ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు వివరించారు.

తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్... పొదెం వీరయ్య మాట్లాడుతూ... ఫారెస్ట్ కార్పొరేషన్ ద్వారా త్వరలో వినూత్న అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామన్నారు. అటవీ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, అడవుల ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగుతామన్నారు. ఫారెస్ట్ కార్పొరేషన్ ద్వారా టూరిజం అభివృద్ధి కూడా చేపడతామన్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ప్రణాళికలు రూపొంద పడుతున్నాయని, త్వరలోనే సమావేశం జరిపి అటవీ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు.

నైపుణ్యానికి పెద్దపీట పేరుతో కార్పొరేట్ల అవసరాల ను తీర్చే కుట్ర....

- 3.06 శాతం నిధులు విద్యారంగానికి సరిపోవు.
- ఉన్నత విద్యను అభ్యసించే వారికి 3 శాతం వడ్డీని ఎత్తివేసి వడ్డీ లేని రుణాలు ఇవ్వాలి.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 23,భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయాన్ని నిరసిస్తూ రేపు జిల్లా వ్యాప్త నిరసనలకు పిలుపునిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి వీరభద్రం తెలిపారు. కొత్తగూడెం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బడ్జెట్ కేటాయింపుల ను నిరసిస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపు లు విద్యార్థి లోకానికి తీవ్ర నిరాశ మిగిల్చాయనీ, యువతకు ఉపాధి, నైపుణ్యానికి పెద్ద పీట పేరుతో కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ అవసరాలను తీర్చే మానవ వనరులను తయారు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోంది, వృత్తి విద్యా కోర్సులను ప్రోత్సహించడం నూతన జాతీయ విద్యా విధానంలో భాగమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో దేశంలో 1000 ఐటీఐ లను అభివృద్ధి చేసి, కోర్సుల కంటెంట్ కార్పోరేట్ అవసరాలకు తగ్గట్టుగా మార్చి, కార్పోరేట్ కంపెనీల సహకారంతో రానున్న ఐదు సంవత్సరాల లో 20 లక్షల మంది యువతను నైపుణ్య వంతులుగా చేసి ఉపాధి కల్పిస్తామని కేంద్రం చెబుతోందన్నారు. 3 శాతం వడ్డీతో ఉన్నత విద్యను అభ్యసించే వారికి 10 లక్షల రూపాయలు, లక్ష మంది విద్యార్థులకు ఇ-వోచర్లు అందించనున్నట్లు చెబుతున్న ప్రభుత్వం రుణాలకు అర్హత సాధించేందుకు నిర్దిష్టమైన ప్రమాణాలేంటో తెలిపాలన్నారు. ఉన్నత విద్యను అభ్యసించే వారికి వడ్డీలేని రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోటి మంది యువతకు 500 టాప్ మల్టీ నేషనల్ కంపెనీలలో ఇంటర్న్షిప్ లకు సిఎస్ఆర్ నిధుల నుండి 5000 నెలవారీ స్టై ఫండ్ ఇస్తామని ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందని ఇది కార్పోరేట్ అవసరాలను తీర్చే మానవ వనరులను సమకూర్చే కుట్ర అన్నారు. ఉద్యోగాలే ఆర్థికాభివృద్ధికి పునాది అంటూనే ప్రభుత్వ రంగలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా ప్రైవేటు ను ప్రోత్సహించడం సరైంది కాదన్నారు.బడ్జెట్ కేంద్ర విశ్వవిద్యాలయాలు, ఐఐటీలు, కేంద్ర ప్రభుత్వ పాఠశాలలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. బడ్జెట్ పూర్తిగా విద్యార్థులు, యువత భవిష్యత్తును కార్పోరేట్ల కు తాకట్టు పెట్టే విధంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జూనియర్ కళాశాల నాయకులు ప్రవీణ్,సాయి,రవి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీ కి ఆపరేషన్ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 23, భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో గైనకాలజిస్ట్ డాక్టర్ కొరత ఉండగా గర్భిణీ స్త్రీ పురిటినొప్పుల తో ఇబ్బంది పడుతుందని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు దృష్టికి రాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి వెళ్లి గర్భిణీకి సంబంధించి రిపోర్ట్స్ పరీక్షించి వారికి ఆపరేషన్ చేయాలని డ్యూటీ డాక్టర్ తెలియజేయగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆపరేషన్ చేసి పండంటి బిడ్డకు జన్మనిచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకి గర్భిణీ స్త్రీ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వైద్యులు, నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు...

ముంపుకు గురైన ప్రజలకు సేవలు అందించాలి.

- గోదావరి స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ అమర్ సింగ్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 23:

భద్రాచలం గోదావరి ముంపు పరివాహక ప్రాంతాలలో 10 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్యులు, స్థానికతను పాటించి అప్రమత్తంగా ఉండి 24 గంటలు ముంపునకు గురి అయ్యే ప్రజలకు సేవలు అందించాలని వైద్య ఆరోగ్యశాఖ అదనపు సంచాలకులు (మలేరియా మరియు ఫైలేరియా) గోదావరి స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ అమర్ సింగ్, వైద్యులకు సూచించారు.

మంగళవారం ఐటిడిఏ కార్యాలయంలోని అదనపు వైద్య శాఖ అధికారి చాంబర్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా ముంపు ప్రాంతాలలో పనిచేసే డాక్టర్లకు, వైద్య సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద తాకిడికి మరియు ముంపునకు గురి అయ్యే గ్రామాల గిరిజన ప్రజలను ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు ఇబ్బంది కలగకుండా వారిని ముందుగానే గుర్తించి, దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చేర్పించి డెలివరీ అయ్యే వరకు తగు జాగ్రత్తలు తీసుకొని వైద్య పరీక్షలు చేస్తూ ఉండాలని అన్నారు. అలాగే గ్రామాలలోని గిరిజన ప్రజలకు వైరల్ ఫీవర్ పట్ల అలసత్వం వహించ కూడదని, అందరికీ రక్త పరిక్షలు చేసి తగినన్ని మందులు అందించాలని, పునరావాస కేంద్రాలలో ఉండే కుటుంబాల కు తప్పనిసరిగా వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్ని రకాల మందులు అందుబాటు లో ఉంచుకోవాలని ఆయన డాక్టర్లకు ఆదేశించారు. వరద తాకిడికి గురి అయిన గ్రామాలలో తప్పనిసరిగా బ్లీచింగ్ పౌడర్ చెల్లించాలని, అలాగే దోమల మందు పిచికారి చేయాలని, గ్రామాలలో మురికి నీరు నిలువ ఉండకుండా చూసే విధంగా ప్రజలకు తెలియజేయాల ని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలాజీ, డాక్టర్ చైతన్య, డాక్టర్ స్పందన తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ నూతన మండల కమిటీ ఎన్నిక.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 23,అశ్వాపురం మండలం ఓం శక్తి ఫంక్షన్ హాల్లో జరిగిన ఏఐటియుసి 13వ మండల మహాసభల్లో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు గా జక్కుల రామచందర్ రావు, మండల అధ్యక్షులు గా రాయపూడి రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మల్లెం మోహన్, ఉపాధ్యక్షులుగా సర్వ కృష్ణ, ధరవత్ రాంబాబు, లంకెల లింగరాజు, ప్రధాన కార్యదర్శిగా ఏడేళ్ళి శ్రీను, ఉప ప్రధాన కార్యదర్శిగా మెలాపుర సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా కోరేం శ్రీలత, సాదం యాదగిరి రెడ్డి, మోత్కూరు నవీన్, కె ఇందిర, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా బాగోతపు సతీష్, గంట క్రాంతి కిరణ్ రెడ్డి, తెల్లం మంగ తాయారు, ప్రచార కార్యదర్శులు గా ముద్దు శెట్టి నరసింహారావు, మోత్కూరు బాబూరావు తో, పాటు మరో 30 మంది నీ కమిటీ సభ్యులు గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు..

వరద బాధితులకు 24 గంటలు వైద్య సేవ అందించాలి.

-డీఎస్ఓ ప్రభాకర్ రావు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 23, గోదావరి వరదల వలన ముంపునకు గురి అయ్యే గ్రామాల ప్రజలకు గోదావరి వరదకు సంబంధించిన హెచ్చరికలను తెలియజేయడానికి, ఐటిడిఏ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 24 గంటలు పనిచేస్తున్నది, లేనిది ప్రాజెక్టు అధికారి బి రాహుల్ మరియు సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్ ఆదేశానుసారం పరిశీలించడం జరిగిందని డీఎస్ఓ ప్రభాకర్ రావు అన్నారు.

మంగళవారం ఐటీడీఏ కార్యాలయంలో ని వరదలకు సంబంధించిన కంట్రోల్ రూమ్ లోని సిబ్బంది పనితీరు ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి వరదలకు సంబంధించిన కంట్రోల్ రూమ్ కు గోదావరి వరదల హెచ్చు,తగ్గుల వివరాలు తెలుసుకోవడానికి ముంపునకు గురి అయ్యే వివిధ మండలాలు, గ్రామాలు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వరద తాకిడి గురి అయ్యే జిల్లాల ప్రజలు ఫోన్ ద్వారా తెలుసుకుంటూ ఉంటారని, సిబ్బంది ప్రతీది వారి యొక్క ఫోను నంబరు, సమయము, వారి యొక్క పేర్లు, గ్రామము, మండలం, జిల్లా, తప్పని సరిగా రిజిస్టర్లో నమోదు చేయాలని, వారు కోరిన గోదావరి యొక్క హెచ్చు, తగ్గుల వివరాలు తప్పని సరిగా వారికి తెలపాలని, అలా చేస్తున్నది లేనిది రిజిస్టర్ ను పరిశీలించడం జరిగిందని ఆయన అన్నారు. సిబ్బంది మాత్రం ఫోన్ చేసిన ప్రతి ఒక్కరికి ఓపికతో గోదావరి యొక్క హెచ్చు, తగ్గుల సమాచారము తెలియజేస్తున్నారని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో విధులలో ఉన్న సిబ్బంది రాజ శేఖర్, భాస్కర్, శ్రీనివాస్, బుచ్చిబాబు, తదితరులు పాల్గొన్నారు.

నూతన కరకట్ట నిర్మాణ పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం .

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 23,భద్రాచలం కునవరం రోడ్ లో నూతనంగా నిర్మించిన కరకట్ట పనులను పర్యవేక్షించి, గోదావరి పెరుగుతున్నందున పనులు తాత్కాలికంగా అపేసి వాటర్ భద్రాచలం లోకి రాకుండా రోడ్ ను ఇసుక బస్తాల తో బ్లాక్ చేయడం జరిగిందని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకి అధికారులు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు...

ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొండిశెట్టి కృష్ణమూర్తి, అరికెల తిరుపతిరావు,ఎండి నవాబ్, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, పుల్లగిరి నాగేంద్ర, జమిర్, రైతులు, తదితరులు పాల్గొన్నారు...

ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిలుపు మేరకు....

ఆర్థిక సాయం అందజేసిన ప్రెస్ క్లబ్ సభ్యులు ....

పెబ్బేరు జూలై23 (సి కే న్యూస్)పెబ్బేరు పట్టణ కేంద్రానికి చెందిన డివై ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ భాస్కర్ గత వారం పెబ్బేరులో జరిగిన రైతు సంబరాల్లో న్యూస్ కవర్ చేస్తూ ప్రమాదవశాత్తు కిందపడి కాలుకు ప్యాచర్ కావడం జరిగింది.

దీంతో ఆయనకు ఆర్థిక సహాయం చేయాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గొడుగు బాలవర్ధన్ ప్రెస్ క్లబ్ సభ్యుల సమావేశం నిర్వహించి సభ్యుల దృష్టికి తెచ్చారు.మానవతా దృక్పథంతో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జి బాలవర్ధన్ సూచన మేరకు ప్రెస్ క్లబ్ సభ్యులు తమకు తోచిన విధంగా చందాగా వేసుకొని 12వేల రూపాయల నగదును మంగళవారం ఆస్పత్రికి వెళ్లి భాస్కర్ కు అందజేశారు. ఆపదలో ఆదుకున్న మీడియా మిత్రులకు భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు నారా శ్రీనివాసులు,పరుశరాం, మందడి చిరంజీవి,రాజేంద్రప్రసాద్,అతీఖ్ పాషా,మంద రాములు తదితరులు పాల్గొన్నారు.

పోడు సాగు భూములకు పట్టాలి ఇవ్వాలి.

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో చర్ల రేంజర్ ఉపేందర్ కి వినతిపత్రం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 23,పోడు సాగు భూములకు పట్టాలి ఇవ్వాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో చర్ల ఫారెస్ట్ రేంజర్ ఉపేందర్ కి వినతిపత్రం సమర్పించారు. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పోడు కొట్టుకొని సాగు చేసుకుంటున్న భూములకి పట్టాలి ఇవ్వకుండా ఫారెస్ట్ అధికారులు ప్రభుత్వం కలిసి భూములు దున్నుకొని ఇవ్వకుండా పంటలు వేసుకునియ్యకుండా వేసిన పంటలను నాశనం చేస్తూ కాలం పబ్బం గడిపిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీలో పీసా 1/70 యాక్టివ్ అటవీ హక్కుల చట్టం ప్రకారం ఏజెన్సీలో ఆదివాసీలకు హక్కులు అని చెప్పి ఆదివాసులు సాగు చేసుకుంటున్న భూముల కి పట్టాలి ఇవ్వకుండా ఆపుతున్నారని వారన్నారు బడా పెట్టు బడిదారులకి కార్పొరేట్ శక్తులకి అటవీ హక్కుల నిబంధనలు ఉల్లంఘిస్తూ న్యాయ సూత్రాలను ఉల్లంఘిస్తూ అధికారులు వాళ్లకెట్ల పర్మిషన్లు ఇస్తున్నారో పరిశ్రమలకు బిల్డింగ్ లకి నిర్మాణాలకు ఎలా పరిమిషన్లు ఇస్తున్నారో చర్ల మండల ప్రజలకు చెప్పాలని వారన్నారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో కూడు, గూడు గుడ్డ లేకుండా అర్ధాకలితో అలమటిస్తున్న ఆదివాసులకు ఎకరం భూమి కొట్టుకొని సాగు చేసుకుంటే వీళ్లకు చట్టాలు నిబంధనలు గుర్తుకు రావడం లేదా అని ఆయన అన్నారు తక్షణమే ఏజెన్సీ ఆదివాసులకు వారి హక్కుల ప్రకారం సాగు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పీ ఓ డబ్ల్యూ మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఇర్ప సమ్మక్క మంగక్క రాజు తులసి రాసి రమేష్ బయమ్మ రాజమ్మ భవాని సెంకర్ పోడు భూముల సాగుదారులు తదితరులు పాల్గొన్నారు.

పోలవరం బ్యాక్ వాటర్ మాకు శాపం.

- ముంపు ప్రాంత ప్రజలకు శాశ్వత పరిష్కారం ఎక్కడ..?
- ముంపు ప్రాంత ప్రజల బ్రతుకులు మార్చే నాయకులే లేరా..?
- రైతులను బడుగు బలహీన వర్గాల ప్రజలను ఇకనైనా ఆదుకోలేరా..?శాశ్వత పరిష్కారం చూపించలేరా..?
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 23, పోలవరం బ్యాక్ వాటర్ వల్ల బూర్గంపాడు మండలం లోని సరిహద్దు ప్రాంతాలైనటువంటి మోతే పట్టి నగర్, సారపాక, ఎంపీ రెడ్డిపాలెం, రెడ్డిపాలెం గోమ్మూరు, ప్రాంత ప్రజలు.. రైతులు.. ప్రతి ఏటా పోలవరం బ్యాక్ వాటర్ వల్ల ఆస్తి నష్టం పంట నష్టంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రభుత్వాలు మారుతున్నాయి నాయకులు మారుతున్నారు... పలు రాజకీయ పార్టీ నాయకులు హామీలు ఇస్తున్నారు... కానీ ఇప్పటివరకు పోలవరం బ్యాక్ వాటర్ వల్ల బూర్గంపాడు మండలంలో ఉన్నటువంటి లోతట్టు ప్రాంతాల ప్రజలకు రైతులకు ఎటువంటి న్యాయం చేయలేకపోతున్నారు ఇకనైనా ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మంత్రులు.. నాయకులు.. ఉన్నత అధికారులు పోలవరం బ్యాక్ వాటర్ పై ఖచ్చితమైన నిర్ణయం తీసుకొని ముంపు ప్రాంత ప్రజలకు న్యాయం చేకూర్చేలా చర్యలు చేపట్టి లోతట్టు ప్రాంత ప్రజలకు ఎత్తైన ప్రదేశంలో పక్క ఇల్లులు నిర్మించి శాశ్వత పరిష్కారం చూపాలని బూర్గంపాడు మండల ప్రజల తరఫున బూర్గంపాడు అఖిలపక్ష నాయకులు కోరుకుంటున్నారు...

స్మితా సబర్వాల్ చేసిన వాఖ్యలు వెనక్కి తీసుకొని, క్షమాపణ చెప్పాలి

- ధరణికోట నర్సింహా
- వి. హెచ్.పి ఎస్. జిల్లా అధ్యక్షులు

సి కే న్యూస్ (సంపత్) జులై 23: బాధ్యతాయుతమైన ఐ. ఏ. ఎస్. అధికారి స్మిత సబర్వాల్, వికలాంగుల పట్ల చేసిన అనుచిత వాఖ్యలు,వెంటనే వెనక్కి తీసుకొని, వికలాంగులకు క్షమాపణ చెప్పాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధరణికోట నర్సింహ డిమాండ్ చేశారు.మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా వి. హెచ్ పి. ఎస్. జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎందరో వికలాంగులు విభిన్న ప్రతిభను కనబర్చి,చరిత్ర పుటల్లోకి ఎక్కిన సంఘటనలు స్మిత సబర్వాల్ మరవరాదని ఆయన అన్నారు. అసలైన వికలాంగురాలుగా స్మిత సబర్వాల్ ను గుర్తించాలని ఆయన అన్నారు. వికలాంగుల సమాజానికి స్మిత సబర్వాల్ భేషరతుగా క్షమాపణ చెప్పాలని లేనిచో వికలాంగుల, ప్రజా సంఘాలు ఆద్వర్యంలో ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్కే షబ్బీర్, జిల్లా కమిటీ సభ్యులు మచ్చ %స్త్ర%ఉపేందర్,జాగిల్లపురం అయిలయ్య,సింగారం రమేష్, రజిత,పద్మ, శ్రీను,సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలం రైల్వే లైన్ విస్మరించిన కేంద్ర బడ్జెట్..

- పోలవరం నిర్వాసితులను పట్టించుకోని కేంద్ర బడ్జెట్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 23,కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రాన్ని కనీసం పరిగణలోకి తీసుకోలేదని, కేంద్రం వివక్షతో కూడిన రాజకీయ బడ్జెట్ను ప్రవేశ పెట్టిందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు ఆరోపించారు. గత అనేక బడ్జెట్లో అన్యాయం చేసినట్టుగానే, కేంద్ర బీజేపీ సారధ్యంలో ప్రవేశపెట్టిన ఈ మూడవ యూనియన్ బడ్జెట్ లో కూడా భద్రాచలం కొవ్వూరు రైల్వే లైను పట్టించుకోక పోవడం దుర దృష్టమని, పక్షపాతానికి నిదర్శనం అని అన్నారు.

అలాగే పోలవరం ప్రాజెక్టు పరిధిలో ఉన్న నిర్వాసితుల గురించి ఎటువంటి స్పష్టమైన, నిర్దిష్టమైన హామీ లేకపోవడం నిర్వాసితులకు అన్యాయం చేయడమేనని అన్నారు. పోలవరానికి కొన్ని నిధులు కేటాయించడం స్వాగతించ తగిన పరిణామం అన్నారు. అలాగే పోలవరం జాతీయ ప్రాజెక్టుగా గతంలోనే నిర్ణయం జరిగిందనీ, ఆ నిర్ణయంలో భాగంగా కొన్ని నిధులను విడుదల చేయటం అర్షించదగ్గ పరిణామం. కానీ పోలవరం నిర్మాణంలో అత్యంత కీలకమైనటు వంటి సమస్య పోలవరం పరిధిలో నిర్వాసితులుగా ఉన్న వారికి నష్టపరిహారం ఇవ్వటంలో కేంద్ర ప్రభుత్వం ఎటువంటి నిర్దిష్టమైన హామీ ఇవ్వలేదని అన్నారు . ఈ సమస్యతో గతం నుండి పోలవరం నిర్వాసిత బాధితులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అలాగే పోలవరం బ్యాక్ వాటర్ వలన భద్రాచలం నియోజకవర్గం, పినపాక నియోజకవర్గం పరిధిలోని మండలాలు, గ్రామాలు ముంపుకి గురవుతున్నాయని, పోలవరం బ్యాక్ వాటర్ వల్ల ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించడం లో కేంద్రం ఎటువంటి సూచనలు గాని, సలహాలు గాని పాటించలేదని అన్నారు. ఈ విషయమై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం ఇటీవల చర్చల సందర్భంగా భద్రాచలాన్ని ఆనుకొని ఉన్న ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణ రాష్ట్రం భద్రాచలానికి అనుసంధానం చేసే విధంగా ప్రయత్నాలు కొనసాగిస్తామని వచ్చిన వార్తల్లో ఎటువంటి స్పష్టత లేదన్నారు. ఇప్పటికైనా తెలుగు రాష్ట్రాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రెండు తెలుగు ప్రభుత్వాలు ప్రజల ప్రయోజనాలను పరిరక్షించాలని ఆయన కోరారు.

అలాగే ఈ బడ్జెట్ పేదలను కొట్టి పెద్దలకు పెట్టేదిగా ఉన్నదని విమర్శించారు. లాభాలన్నీ కార్పొరేట్ సంస్థలకు, భారాలన్నీ పేద, మధ్యతరగతి ప్రజానీకం పైన వేసేదిగా ఉన్నదని అన్నారు. విభజన చట్టంలో ఉన్న హామీలను పట్టించుకోలేదని విమర్శించారు. పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రెండో రాష్ట్రాల్లో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ఎటువంటి ప్రయత్నాలను ఈ బడ్జెట్ లో ప్రస్తావించలేదని విమర్శించారు. తెలంగాణలో ఉన్న బిజెపి ఎంపీలు తెలంగాణ ప్రజలకు బడ్జెట్లో నిధుల కేటాయింపు కి, పక్ష పాతానికి ఏమి సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు.

రెండవ ఏఎన్ఎం లను రెగ్యులర్ చెయ్యాలి.

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యదర్శి నరాటి ప్రసాద్.
- రెండవ ఏఎన్ఎం లను బేషరతుగా పర్మినెంట్ చేయాలి,పని ఒత్తిడి తగ్గించాలి.
- పిఆర్సి బకాయలు వెంటనే చెల్లించాలి.
- భీమా సౌకర్యం కల్పించాలి.

ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్
AITUC
AITUC
గూడెం జిల్లా సమితి

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 23, తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో రెండవ ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్నటు వంటి వారిని భేషరతుగా పర్మనెంట్ చేయాలని ఏఐటీ యూసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో సమ్మె సందర్భంగా చర్చల్లో భాగంగా ఏ ఎన్ ఎం ఉద్యోగాలను పర్మినెంట్ చేస్తాం అని లేదా గ్రాస్ శాలరీ ఇవ్వడం, పని ఒత్తిడి తగ్గించాలి అనేదానిపై ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది కానీ ఇంతవరకు ఆ కమిటీ సమావేశమైంది లేదు ప్రస్తుతం ప్రభుత్వం సమస్యల పై నోరు మేద పటం లేదు అని సమ్మె సందర్భంగా ఈ నాటి మంత్రులు ప్రతి పక్ష హెూదాలో వచ్చి ఏ ఎన్ ఎం లను కాంగ్రెస్ అధికారం లోకి వచ్చాక పర్మినెంట్ చేస్తాం అన్న హామీ మర్చిపోయారా అని ప్రశ్నిచ్చారు,

తక్షణమే ఇంటర్ నెల గా 2 ఏ ఎన్ ఎం లను పదోన్నతి కల్పించి ప్రభుత్వం ఉద్యోగులగా మార్పు చెయ్యాలి అని. పి ఎఫ్ . గ్రాడ్యూటీ, పెన్షన్, కారుణ్య నియామకాలు. చేపట్టాలని. ట్రాన్సఫర్ లు జరపాలి అని పదోన్నతి కి అవకాశం ఇవ్వాలి అని కోరినారు.

ఈ సమావేశం లో యూనియన్ జిల్లా అధ్యక్షులు బానోత్ పార్వతి. కార్యదర్శి ప్రియాంక. జ్యోతి. . పుష్ప, రాములమ్మ, పద్మజ, అరుణ. దేవిక. అరుణ కుమారి. రాదా, రాణి, కౌసల్య. తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు అండగా ఉందాం!!

- కేశంపేట్ మండల మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

Galaxy A34 5G

సీ కే న్యూస్ :కేశంపేట మండలంలోని అర్హులైన దివ్యాంగులందరికీ సుమారుగా 400 బస్సు పాసులు ఉచితంగా అందజేసిన కేశంపేట మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ కేశంపేట్ మండల ఇంచార్జ్ సూరమోని యాదయ్య, విహెచ్పిఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు యాదమ్మ, విహెచ్పిఎస్ మండల మహిళా ఇంచార్జ్ మమత, హైదరాబాద్ టిఎస్ఆర్టిసి వన్ డిపో పి.హెచ్.సి బస్సు పాస్ ఇంచార్జ్ శ్రీరామ్, మాజీ సర్పంచ్ శివయ్య, నర్సింలు, యాదయ్య, బాబయ్య, సత్యం, లక్ష్మయ్య, టైలర్ యాదయ్య, శంకర్, రామచంద్రయ్య, రామచంద్ర, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువచ్చిన వారిని ఎవరినైనా ఉపేక్షించేది లేదు .

- డాక్టర్ మట్టా దయానంద్.
- కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరిని ఖమ్మం జిల్లా కలెక్టర్ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తా.
- మహాత్మ జ్యోతి పూలే గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.

సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్. పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామం లోనీ మహాత్మా జ్యోతి బాపూలే బాలికల తెలంగాణ బి సీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ను మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ ఆకస్మితిగతానికి నిర్వహించి విద్యార్థులతో హాస్టల్ వసతులు గురించి బాలికల తరగతి గదులను, విద్యార్థినిల విద్యా విధానం మరియు ఆహార%శీ%, పరిశుభ్రత లను పరిలించినరు.

ఈ తరుణంలో హాస్టల్ లో చిన్నారులను స్వయంగా కలుసుకొని రోజు వారి దీన చర్య ప్రకారం ఆహారం అందుతున్న విధానాన్ని అడగగా వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాల చిన్నారులు ఆహార నాణ్యత లోపాలు గురించి వివరించినారు.

గుడ్డు అందించటం లేదు అని, ఉప్మా, పులిహెూర,చారు, సాంబారు, కూరలు నాణ్యత ఉండటం లేదు అని, చికెన్ కూడా టైం టేబుల్ ప్రకారం ఇవ్వటం లేదు అని, మధ్యాహ్న భోజనం ఆలస్యం గా అందిస్తున్నారు అని, నీళ్ల నీళ్ల గా వుండే మజ్జిగ అందిస్తున్నారు అని విద్యార్థులు తెలిపారు. డాక్టర్ దయానంద్ విద్యార్థినిలా సమాచారం ప్రకారం స్వయంగా గా కిచెన్ రూమ్ ను పరిశీలించగా నాణ్యత లేని కూరగాయలు ను, నాణ్యత లేని వంట సరుకులను పరిశీలించి వెంటనే పాఠశాల మెస్ కాంట్రాక్టర్ రాజు కి ఫోన్ చేసి మాట్లాడి, నాణ్యత లేని ఆహారం చిన్నారులకు అందిస్తున్న కాంట్రాక్టర్ పై వారి నిర్లక్ష్య వైఖరిని జిల్లా కలెక్టర్ ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తానని డాక్టర్ మట్టా దయానంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పాఠశాలల విద్య,ఆహారం,భద్రత. విషయాలలో ఎంతో ఖర్చు చేస్తున్న తరుణంలో కాంట్రాక్టర్లు వారి నిర్లక్ష్య వైఖరితో, ఆర్థిక స్వలాభాలతో చిన్నారులకు ఆకలి కడుపు నింపుతున్నారు అని తెలంగాణ రాష్ట ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువచ్చిన వారిని ఎవరినైనా ఉపేక్షించేది లేదు అని గురుకుల పాఠశాలలో చదువుకొని హాస్టల్లో ఉండే చిన్నారులకు నాణ్యత లేని ఆహారం అందించిన సంఘటనలు నా మనసు ను కలిచివేసింది అని మేస్ ట్రాక్టర్లు పాఠశాల చిన్నారులకు తప్పనిసరిగా నాణ్యమైన ఆహారం అందించండి అని తెలియజేసినరు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజలని నిరాశపర్చిన కేంద్ర బడ్జెట్.

- కీలక రంగాలైన ఈజీఎస్ పథకాన్ని నిర్వీర్యం చేసే బడ్జెట్.
- ఉపాధి కల్పన, ఎరువులు, ఆహార సబ్సిడీలకు కోతపెట్టడం దారుణం.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 23,కొత్తగూడెం : కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ ప్రజలను తీవ్ర నిరాశపర్చిందని, ఇది కక్షసాధింపు చర్యేనని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. కేంద్ర బడ్జెట్టుపై అయన స్పందిస్తూ విభజన హామీల్లో భాగమైన కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటును ఎప్పటి నుంచో తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని, వాటికి నిధులు ఇవ్వకుండా మొండిచేయి చూపారన్నారు. పోలవరం ప్రాజెక్టుపై మక్కువచూపిన కేంద్రం తెలంగాణలోని పాలమూరు-రంగారెడ్డి ఇరిగేషన్ ఎలాంటి నిధులివ్వకుండా అన్యయం చేశారని అన్నారు. విద్యారంగానికి ఆరు శాతం నిధులు కేటాయించాలని విద్యారంగ నిపుణుల, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నప్పటికీ కేవలం 3.25 శాతం నిధులు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. కీలకమైన రంగాలైన ఉపాధి కల్పన, ఎన్ఆర్ ఇజిఎస్, ఆహార సబ్సిడీ, ఎరువుల సబ్సిడీపై భారీ కోతలు విధించారని, గత ఏడాదికంటే ఎన్ఆర్ఇజిఎస్ పథకానికి రూ.4,806కోట్లు, ఆహార సబ్సిడీకి రూ.66,750 కోట్లు, ఎరువుల సబ్సిడీకి రూ.87,000కోట్లు, ఉపాధి కల్పనకు రూ.433కోట్లు కోత పెట్టి రైతులను, పేదలను, కూలీలను, నిరోద్యోగ యువతను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. అధికారాన్ని పదిలం చేసుకునేందుకు ఎన్డీయే పాలిత రాష్ట్రాలకు భారీ కేటాయింపులు చేసి, విపక్ష పాలిత రాష్ట్రాలకు మొండిచేయి చూపిందని ఆరోపించారు. కేంద్ర బడ్జెట్టులో అన్యాయం జరుగుతున్నా రాష్ట్రానికి చెందిన బిజెపి మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ నోరు మెదపకపోవడ సిగ్గుచేటని విమర్శించారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి.- వైస్ ఎంపీపీ దాసరి.

సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్. గత పది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గంగారం గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) మంగళవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. డెంగ్యూ టైఫాయిడ్, వంటి విష జ్వరాలు ప్రభలే అవకాశాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ కాచి వడపోసిన నీటిని త్రాగాలని, ఆరోగ్య ఏమాత్రం ఇబ్బందిగా ఉన్న వెంటనే హాస్పిటల్ కి వెళ్లి రక్త పరీక్షలు చేయించుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సకల సౌకర్యాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే రోగాలు దరిదాపుకు చేరవని, గంగారం ప్రజలందరికీ అండగా ఉంటానని, ఎవరికి ఎటువంటి ఇబ్బంది వచ్చినా తక్షణమే స్పందించి ఆదుకుంటానని అన్నారు.

తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది గాడిది గుడ్డా

- రుణమాఫీతో గర్వంగా గల్లా ఎగరేస్తాం
- రైతుల పక్షపాతి మా సీఎం రేవంత్ రెడ్డి
- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్

తెలంగాణ
TELANGANA LEG
ASSEMBLY

తెలంగాణ
TELANGANA LEG

సీ కే న్యూస్ :తెలంగాణ రాష్ట్రంలో కనివిని ఎరుగని రీతిలో రైతులకు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని.. రైతుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక భారతీయ జనతా పార్టీ నాయకులు కొందరు అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని పాలమూరు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, డాక్టర్ వంశీకృష్ణ తదితరులు విమర్శించారు.

మంగళవారం తెలంగాణ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బిజెపి తీరుపై ధ్వజమెత్తారు.

2 లక్షల రూపాయల రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు న్యాయం చేస్తుంటే బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్, మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ లేనిపోని విమర్శలు ప్రభుత్వంపై చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ తెలంగాణ రాష్ట్రానికి రైతులకు ఏం చేశారు చెప్పాలని మీడియా ముఖంగా నిలదీశారు. పాలమూరు ఎంపీ డీకే అరుణ మీడియా ముందు ఎన్నో అడ్డం పొడవు మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. అసలు తెలంగాణ రాష్ట్రానికి బిజెపి నాయకులు ఎంపీలు చేసింది ఏమిటంటే గాడిద గుడ్డా అని

నిలదీశారు.ముఖ్యమంత్రి పలు సందర్భాల్లో బిజెపి తెలంగాణకు చేసింది గాడిద గుడ్డే అనీ పళ్లు సందర్భాల్లో చెప్పారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎద్దేవా చేశారు. రుణమాఫీలో సాంకేతిక లోపాలను ఎత్తిచూపుతూ ప్రభుత్వం రుణమాఫీని రైతులకు ఇవ్వకుండా కుట్ర చేస్తున్నారని అబద్ధాలు చెప్పడం బిజెపికి తగదని హెచ్చరించారు. తన నియోజకవర్గంలో కూడా కొన్ని రైతుల అకౌంట్ నంబర్లు తప్పుగా ఉండడం వల్ల బరోడా బ్యాంక్ లో కొంత జాపం జరిగిందని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకువెళ్లినట్టు చెప్పారు. చిన్నచిన్న సాంకేతిక కారణాలను పెద్దగా చూపిస్తూ బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్యే శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి నాయకులు మాట్లాడుతున్న తీరు ఆక్షేపనీయమని అన్నారు. ఒక ప్రభుత్వ పథకాన్ని అమలు చేసేటప్పుడు దానికి సంబంధించిన నియమ నిబంధనలు ఉంటాయని గుర్తు చేశారు. రేషన్ కార్డు ఉంటేనే రుణమాఫీ వస్తుందని బిజెపి నాయకులు మీడియా ముందు తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని చెప్పారు. రెండు లక్షల రుణాలు ఉన్న అర్హులైన రైతులకు అందరికీ రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. ఎక్కడైనా సాంకేతిక లోపాలు ఏర్పడితే వాటిని సరిచేసి రైతులకు రుణమాఫీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎవరికైనా రైతులకు రుణమాఫీ కాకపోతే తమ కార్యకర్తలకుగాని ఎమ్మెల్యేలకుగాని ఎక్కడైనా అడగవచ్చని చెప్పారు. రుణమాఫీ చేసిన విధానంతో మా ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కార్యకర్తలు ఎంతో గర్వంతో గల్లా ఎగరేసి తిరుగుతున్నామంటూ ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. పాలమూరు ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి రైతుల పక్షాన నిలబడినందుకు తమకు గర్వంగా ఉందని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని చూస్తే రైతులకు మేలు చేసిన రాజశేఖర్ రెడ్డి పాలన మరోసారి గుర్తొస్తుందని ప్రశంసలు కురిపించారు..

అనారోగ్యంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి



సి.కె న్యూస్ చేగుంట జులైలి 24 రిపోటర్ (కొండి శ్రీనివాస్)మాసాయిపేట గ్రామ శివారులోని వడ్డెర కాలనీకి వెళ్ళు రోడ్డు ముందు నిజామాబాద్ వైపు నుండి హైదరాబాద్ వైపు వెళ్ళు ఎన్ హెచ్ 44 రోడ్డు డివైడర్ పైన ఉదయం సోమవారం 22 07 2024 .నాడు 8 గంటల సమయంలో గుర్తుతెలియని మగ వ్యక్తి వయసు 50-55 సంవత్సరాలు గల వ్యక్తి అనారోగ్యంతో నడుచుకుంటూ వెళ్లి పడిపోగా చికిత్స గురించి గాంధీ హాస్పిటల్ తీసుకొని వెళ్లి అడ్మిట్ చేయగా చికిత్స పొందుతూ నిన్న సాయంత్రం సమయంలో చనిపోయినాడు అని మాసాయిపేట పంచాయతీ సెక్రెటరీ ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినారు ఇట్టి గుర్తుతెలియని మగ వ్యక్తి పై బ్లూ కలర్ తెలుపు రంగు గీతల షర్టు బూడిద రంగు నైట్ పాయింట్ కలదు ఎడమ చేతికి స్టీల్ కడెం మరియు రాగి ఉంగరం కలదు ఇట్టి వ్యక్తిని గుర్తుపట్టినచో చేగుంట ఎస్సై ఫోన్ నెంబరు 8712657936 కు ఫోన్ చేసి తెలుపగలరు.

రాష్ట్రం లోనే మన జిల్లాను మహిళా శక్తికి ఆదర్శవంతంగా నిలపాలి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్..

తేది: 23-07-202
పట్టణ పేదరిక
ల సముదాయము, భద్రాద్రి కొ

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 23,మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా శక్తి పథకం పై అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సులో మున్సిపల్ కమిషనర్లు, ఏపీఎంలు, మెప్మా సిబ్బంది, సెర్ప్ డిపిఎమ్ లు, పరిశ్రమల శాఖ అధికారులు మరియు బ్యాంక్ అధికారులు లకు మహిళా శక్తి పథకం పై అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మన జిల్లాను రాష్ట్రంలోనే మహిళా శక్తి కి ఆదర్శవంతంగా నిలపాలి అని తెలిపారు.మహిళలకు జీవనోపాధి కల్పించాలని, వారిని ఆర్థికంగా బలోపేతం చెయ్యాలి అనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ పథకాన్ని జిల్లాల్లో విజయవంతంగా అమలు పరచాలని తెలిపారు. మన జిల్లాలో అటవీ సంపద పుష్కలంగా ఉన్నదని దానిని సరైన విధంగా ఉపయోగించుకొని మహిళలు అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు.మహిళా సంఘాలు వారు ఏర్పాటు చేసే ప్రతి పరిశ్రమ పైన అవగాహన మరియు ధైర్యం ఉంటేనే వారు విజయం సాధిస్తారని తెలిపారు. మహిళా సంఘాలు ఏర్పాటు చేసే చిన్న పరిశ్రమలు వాటి ద్వారా తయారయ్యే వస్తువుల మార్కెట్ మరియు ప్రజల అవసరమైన వస్తువులు చేయడం ద్వారా విజయం సాధించవచ్చని సూచించారు. సంఘాలు స్థాపించే చిన్న పరిశ్రమలు పూర్తి నాణ్యత పాటిస్తూ, ఆకర్షణీయమైన ముద్ర రూపొందించుకోవాలని సూచించారు. మహిళా సంఘాలు చిన్న పరిశ్రమలైన కూరగాయల పెంపకం మరియు అమ్మకం, బెకరీ, బ్యూటీపార్లర్, క్రీ పాయింట్, కొబ్బరినూనె తయారీ కేంద్రాలు , హోటల్స్ మరియు కంప్యూటర్ కోచింగ్ సెంటర్లు తదితర చిన్న పరిశ్రమలు స్థాపించడం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా కూరగాయల పెంపకం మరియు వాటిని అమ్మకం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు. అలానే మన జిల్లాలో దొరికే ఇప్ప పువ్వు ఎన్నో పోషక విలువలకు తో కూడుకున్నదని బ్రెడ్ మరియు బిస్కెట్స్ తయారు చేయడం ద్వారా అందరికీ పోషక ఆహారం అందించడం మరియు మహిళలు అభివృద్ధి కూడా చెందవచ్చు అని తెలిపారు. మనం నిత్యం ఉపయోగించు కునే వస్తువులు తయారీ లేదా అమ్మకం ద్వారా అభివృద్ధి సాధించవచ్చు అని తెలిపారు. మన జిల్లా బోడ కాకరకాయ సాగుకు అనుకూలంగా ఉంటుందని ప్రస్తుతం మార్కెట్లో బోడ కాకరకాయ పావు కేజీ 100 ఉందని దానిని సాగు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందటంతో పాటు మనం ఇతర ప్రదేశాలకు ఎగుమతి కూడా చేసే అవకాశం ఉందని దానిని మనం సద్వినియోగ పరచుకోవాలని తెలిపారు.రాగి, జొన్న , కొర్రలు, సామ లు తదితర పోషక విలువలు ఉన్న ఆహారానికి మంచి డిమాండ్ ఉన్నదని వీటి ద్వారా నాణ్యమైన ఆహారాన్ని తయారు చేసి విక్రయించడం ద్వారా ఆర్థికం గా అభివృద్ధి చెందవచ్చును తెలిపారు. సంఘాలు ఏర్పాటు చేసే ప్రతి పరిశ్రమ లో ఎంత ఆదాయం వస్తుంది అనే అంచనా వేసుకోవాలని ఆయన తెలిపారు. మహిళా సంఘాలకు ఏదైనా చిన్న పరిశ్రమల స్థాపనకు కావలసిన శిక్షణ కూడా అందిస్తామని కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘాలకు అవగాహన ఉన్న పరిశ్రమల ఏర్పాటుపై ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విద్యాచందన, పరిశ్రమల శాఖ అధికారి తిరుపతయ్య,లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి,మున్సిపల్ కమిషనర్లు, ఏపీఎంలు, మెప్మా సిబ్బంది, మరియు సెర్ప్ డి పి ఎం లు, తదితరులు పాల్గొన్నారు.

జైత్రం తండాలో ఒకే కుటుంబంలో నలుగురికి డెంగ్యూ వ్యాధి

సి కె న్యూస్ చేగుంట జులై 23. రిపోటర్ (కొండి శ్రీనివాస్)మెదక్ జిల్లా చేగుంట మండలం జైత్రంతండాలో ఒక కుటుంబంలో నలుగురికి డెంగ్యూ లక్షణాలు

హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

గ్రామంలో పర్యటించి వివరాలు సేకరిస్తున్న జిల్లా వైద్యాధికారి

లహరి బస్సును ప్రారంభించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 23, భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్ లో నూతనంగా ప్రారంభమైన లహరి ఏపీ స్లీపర్ అండ్ సిట్టర్ బస్సును ప్రారంభించడానికి విచ్చేసిన ముఖ్య అతిథి భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుని డిపో మేనేజర్ శాలువాతో సత్కరించారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా బస్సు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ బస్సు సేవలు భద్రాచలం టు బి హెచ్ ఇ యల్ వరకు కొనసాగుతాయని తెలియజేశారు. ప్రయాణికులు వినియోగించుకోవాల్సిందిగా కోరారు...

ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, కొండశెట్టి కృష్ణమూర్తి, ఎండి నవాబ్, నర్రా రాము, అరికెల తిరుపతిరావు, భీమవరపు వెంకటరెడ్డి, కడియం రామాచారి, పుల్లగిరి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు...

బదిలీల ప్రక్రియ కౌన్సిలింగ్ ద్వారా నిర్వహించాలి.

తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ శరత్ సంబంధిత డిడి ట్రైబల్, డిటిడిఓ.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 23, తెలంగాణ రాష్ట్రం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనిచేయుచున్న ప్రధానోపాధ్యాయులు, టీచర్ల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ స్థానికత మరియు ఖాళీల పొజిషన్లో ప్రకారము ఆన్లైన్ ద్వారా చేపట్టాలని సంబంధిత డిడి ట్రైబల్ వెల్ఫేర్, డిటిడిఓలు పారదర్శకంగా చేపట్టి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా ప్రక్రియ పూర్తి చేయాలని తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ శరత్ సంబంధిత డిడి ట్రైబల్, డిటిడిఓలకు ఆదేశించారు.

మంగళవారం గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బదిలీల ప్రక్రియ పై తీసుకోవలసిన కార్యాచరణ పై ఆయన తగు సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయాలలో కానీ, ఆశ్రమ పాఠశాలలో పని చేయుచున్న ప్రధానోపాధ్యాయులు, డిప్యూటీ వార్డెన్లు, ఉపాధ్యాయులు ఒకే చోట పని చేసిన వారికి తప్పని సరిగా కౌన్సిలింగ్ ద్వారా బదిలీ చేయాలని, 70 శాతం మెడికల్ పరంగా ఇబ్బందుల్లో ఉన్న వారికి ప్రభుత్వం సూచించిన విధంగా వెసులు బాటు కల్పించి బదిలీ చేయవలసి ఉంటుందని అన్నారు. బదిలీ మరియు ప్రమోషన్లు కోరు హెచ్ఎం లు, ఉపాధ్యాయులు మరియు సిబ్బందిని ప్రభుత్వ జీవో 317 ప్రకారము ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. బదిలీలు సీనియార్టీ వైజ్ గా చేయాలని, ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు తీసుకోగానే సీనియార్టీ లిస్టు కేటగిరి, క్యాడర్ ల వారిగా అలాగే భార్యా భర్తలకు సంబంధించిన జాబితా మల్టీ జోనల్ లెవెల్ ములుగు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం తప్పనిసరిగా డిడి ట్రైబల్ వెల్ఫేర్, డిటిడిఓ కార్యాలయంలో ప్రదర్శించాలని, సంబంధిత హెచ్ఎంలు, టీచర్లు సీనియార్టీ లిస్టులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే వారం రోజుల్లో పై అధికారుల దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. సీనియార్టీ జాబితా తయారు చేసే విషయంలో ఏమైనా అవకతవకలు జరిగినట్లు, ఎవరైనా హెచ్ఎంలు, ఉపాధ్యాయులు ఫిర్యాదు చేస్తే సంబంధిత డిడి ట్రైబల్ వెల్ఫేర్, డిటిడిఓల పై శాఖాపరమైన చర్యలతో పాటు సహకరించిన సిబ్బంది ని సస్పెండ్ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. బదిలీల ప్రక్రియ కౌన్సిలింగ్ ద్వారా నిర్వహించాలని, ఐటీడీఏ పరిధిలో ప్రాజెక్ట్ అధికారి మరియు కమిటీ సభ్యుల ద్వారా బదిలీలు చేపట్టాలని, ఐటీడీఏ లేని చోట జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ కమిటీ ఆధ్వర్యంలో బదిలీలు చేపట్టాలని, అందుకు డిడి ట్రైబల్ వెల్ఫేర్ డిటిడి వోలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. బదిలీలు కోరే ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు వారు ఇచ్చిన ఆప్షన్ల ప్రకారము ఖాళీలు భర్తీ చేయాలని, ముందుగా ఖాళీలు ఉన్నచోట సీనియార్టీ ప్రకారము కౌన్సిలింగ్ ద్వారా ఆ పోస్టులను భర్తీ చేసిన తర్వాత ఆప్షన్ల ప్రకారము మిగతా వాటిని భర్తీ చేయాలని అన్నారు. బదిలీ మరియు ప్రమోషన్లు పొందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి వెంటనే ఉత్తర్వులు జారీ చేసి రిలీవ్ మరియు జాయిన్ అయ్యేలా చూడాలని, మారుమూల ప్రాంతాలలో పనిచేసే ఉద్యోగులకు స్పెషల్ మెసేజర్ ద్వారా ఆర్డర్ కాపీలు అందజేయాల ని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు గురుకులాలలో కళాశాలలో బడిబాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి తిరిగి ప్రతి విద్యార్థిని ఆయా పాఠశాలల్లో చేర్చుకొని పూర్తిస్థాయిలో అడ్మిషన్ జరగాలని, గవర్నమెంట్ ఇండియా సూచించిన ప్రకారము వైద్య ఆరోగ్యశాఖ సహకారముతో ప్రతి ఇన్స్టిట్యూషన్లో సికిల్ సెల్ క్యాంపు నిర్వహించి ప్రతి విద్యార్థిని విద్యార్థులకు టెస్టులు జరిపి రక్త నమూనాలు సేకరించి విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ప్రగతిని సాధించాలని అన్నారు. ప్రతి పాఠశాలల్లో మెనూ ప్రకారం భోజనము మంచినీరు తప్పనిసరిగా ఉండాలని వంట తయారు చేసే కామెడీల కు ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ద్వారా చక్కని వంట తయారు చేయడానికి శిక్షణ ఇచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. అలాగే పోస్ట్ మెట్రిక్స్ ఉపకార వేతనాలు ప్రతి విద్యార్థికి అందేలా చూడాలని అన్నారు. కొత్తగా పెట్టిన యాప్ ద్వారా పాఠశాలల్లోని టీచర్లు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థుల యొక్క పూర్తి డేటా ఎంట్రీ అయ్యేలా యాప్ ను తయారు చేసుకోవాలని ఆయన అన్నారు.

ప్రభుత్వం సూచించిన జీవో 317 ప్రకారం మల్టీజ్జనల్ ప్రకారము భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం ములుగు జిల్లాలలో పనిచేయుచున్న గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలలలో పనిచేయుచున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయు లు మరియు సిబ్బందికి ఎటువంటి పొరపాట్లు లేకుండా బదిలీల ప్రక్రియ పూర్తి చేస్తామని, కొత్తగా ప్రవేశపెట్టిన యాప్ ద్వారా పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు సిబ్బంది యొక్క డేటా ఎంట్రీ త్వరలో పూర్తి చేస్తామని సెక్రెటరీకి తెలిపారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఇన్చార్జి డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ఆర్ సి ఓ గురుకులం నాగార్జున, వివిధ జిల్లాల డిడి ట్రైబల్ వెల్ఫేర్లు, డిటిడివోలు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ రోడ్డుకు తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలి

- డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధు కృష్ణ

సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)జూలై 23:అకాల వర్షాలకు వలిగొండ రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నదని తక్షణమే మరమ్మతులు చేపట్టాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధు కృష్ణ అన్నారు. రోడ్లను పరిశీలించి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రాస్తోరోకో నిర్వహించారు. రాస్తరోకోని ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా వలిగొండ రోడ్డు గుంతల మయంగా మారడంతో రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. గుంతల మయంగా మారిన రోడ్లను పరిశీలించడం జరిగింది. అనంతరం రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ఆర్డీవో కార్యాలయంలో డి ఎ ఓ శ్రీనివాస్ కి మెమోరడం అందించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీకి పనిరిత్యా వచ్చినప్పుడు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని అన్నారు .అధికారులు స్పందించని యెడల రోడ్డు దిగ్బంధం చేపడతామని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధు కృష్ణ హెచ్చరించారు. రాస్తరోకో కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం సంఘీభావం ప్రకటించారు. రాస్తారోకో కార్యక్రమంలో చిన్న కొందూరు మాజీ ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేశం, డివైఎఫ్ఐ నాయకులు యానాలా రాజశేఖర్ రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు ఉష్కాగుల రమేష్, పల్లె అనిల్ కుమార్, ముప్పిడి పాండు, పల్లె రమేష్, అందె శివ శంకర్, బొంగు గణేష్ తదితరులు పాల్గొన్నారు

అసెంబ్లీలో బునాది గాని కాలువ పునర్నిర్మాణానికి బడ్జెట్ కేటాయించాలి.

- స్థానిక ఎమ్మెల్యే .ఎంపీ. మరియు జిల్లా మంత్రివర్యులు చొరవ తీసుకోవాలి.
- వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 23.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామంలో మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి మాట్లాడుతూ బునాది గాని కాలువ 2006లో కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇక్కడి రైతులు విజ్ఞాపన కొరకు స్పందించి నిధులు కేటాయించి కాలువ మరమ్మతులు ప్రారంభించినారు. గత ప్రభుత్వం కేసీఆర్ పాలనలో పది సంవత్సరాలు కాలయాపన చేసి కేసీఆర్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే మరియు ఎంపీ గారు ఒకసారి కూడా ఈ కాల్వ గురించి ఆలోచన చేయలేదు.

ఇక్కడి రైతుల ఆవేదనలను పట్టించుకోలేదు స్పందించలేదు.

ఒక్కరోజైనా బునాదిగాని కాలువ ను చూసి నా పాపాన పోలేదని.

ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వము సీఎం రేవంత్ రెడ్డి ఇక్కడి రైతుల ఆవేదనను అర్థం చేసుకోవాలని.

ఇక్కడి రైతు కుటుంబాలు వ్యవసాయం చేసుకొనుటకు సరైన నీళ్లు లేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని.

అసెంబ్లీలో బునాది గాని కాలువకు బడ్జెట్ కేటాయించి.

వెంటనే మరమ్మతులు పూర్తి చేయాలని బునాది కాలువ పూర్తి అయితే . ఆలేరు నియోజకవర్గం లోని కొన్ని చెరువులు మరియు తుంగతుర్తి నియోజకవర్గంలోని కొన్ని చెరువులు మరియు బోనగిరి నియోజకవర్గంలోని కొన్ని చెరువులు పూర్తిగా నిండి సస్యశ్యామలం అవుతాయని. బోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి .ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ స్పందించి. జిల్లా మంత్రిగారు ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ద్వారా బడ్జెట్ కేటాయించి బునాది గాని కాలువను పూర్తి చేయాలని మీడియాతో రైతులు మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో కంచనపల్లి రైతులు పైల్వాన్ పురం రైతులు రేపాక రైతులు మరియు రేసు బుచ్చిరెడ్డి ఎలిమినేటి సురేష్ రేకుల ప్రభాకర్ గణేష్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి గొర్ల ఐలయ్య మన్యం ప్రభాకర్ రెడ్డి బి నరసింహ పైల వెంకటరెడ్డి కందిపప్పు రెడ్డి కందాల నరేష్ రెడ్డి పాల్గొన్నారు.

క్రింది ప్రాంతం పొలాలకు నీరు అందేలా చర్య తీసుకోవాలి.

ఏఈ కి వినతి పత్రంఅందజేత.

వెంకటాపురం మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం.

సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 23. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం మీడియాతో మాట్లాడుతూ ఈరోజు వలిగొండ మండలం నుండి క్రింది ప్రాంతాల కు పంటలు పండించుకునే విధంగా నీళ్లు రావడంలేదని క్రింది ప్రాంతం రైతులకు పొలాలకు నీళ్లు వెంటనే విడుదల చేయాలని.

ఏఈ వేణుగోపాలరావు సార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది.

మీడియాతో ఆయన మాట్లాడుతూ వలిగొండ మండలం నుండి క్రింది ప్రాంతాల చెరువులు వెల్వేర్తి .పులిగిల్ల. మొగిలిపాక .ఆరూరు. వెంకటాపురం. పాలడుగు. పల్లెర్ల. గ్రామాల చెరువులలో నీళ్లు లేక రైతులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నరూ .

దీనికి కారణము సంగం దగ్గర భీమలింగం షెటర్లు పూర్తిగా మూసి వేయడం జరిగింది.

క్రింది ప్రాంతం లో ఉండే చెరువులకు నీరు వచ్చేది ఆగిపోవడం జరిగింది . ఈ విషయంపై ఏఈకి ఈరోజు వినతిపత్రం అందజేసినాము.

దీనిని పూర్తిగా పై అధికారులు పరిశీలించి వెంటనే క్రింది ప్రాంతం వారికి నీరు వచ్చే విధంగా షెటర్లు పైకి లేపి నీరు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని.

నీళ్లు అందగా పంటలు ఎండిపోయి ఆందోళనకు గురి అవుతున్నారని వెంటనే చర్య తీసుకోకుంటే. ఈ విషయం పైన కలెక్టర్కు వినతి పత్రం అందజేయడం జరుగుతుందని.

ఈ విషయం పై స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి .మరియు ఎంపీ. మరియు జిల్లా మంత్రివర్యులు స్పందించి వెంటనే దిగువ ప్రాంతానికి నీరు వచ్చే విధంగా సంఘం భీములింగం దగ్గర సెంటర్లు పైకి లేపి నీరు విడుదల చేయాలని మీడియా ద్వారా మాట్లాడి కోరినారు.

ఈ కార్యక్రమంలో రైతులు బరిసెట్టి కృష్ణవేణి చంద్రకళ కమల సాలమ్మ సూర్య కళ జక్క శ్రీశైలం రాంరెడ్డి మాజీ ఎంపీటీసీ ఉప్పల్ రెడ్డి సర్పంచ్ మాజీ పల్లెర్ల లింగారెడ్డి ఎంపీటీసీ మాజీ సోలిపురం నరసింహారెడ్డి మరియు రైతులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ జన్మదిన వేడుకలు

రాంనగర్ కాలనీ మాజీ కౌన్సిలర్ చేగూరి రాజేందర్ రెడ్డివి

సి కే న్యూస్ :కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ రాంనగర్ కాలనీ మాజీ కౌన్సిలర్ చేగూరి రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకల సంధర్బంగా %జ౦% కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. అలాగే కాలనీకి చెందిన మైనారిటీ అమ్మాయి మహమ్మద్ కరిజ్మా అనే అమ్మాయికి కాలేజ్ ఫీస్ 11 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. కార్యక్రమంలో జీ రవికుమార్, కర్ణకోట ధనరాజ్,గడ్డమీడి రమేష్, విజయ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కర్ణకోట అంజి,సాయి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఎంపీలు తెలంగాణకు తెచ్చింది గాడిద గుడ్డు

- జిల్లా నాయకులు బుడ్డ భాగ్యరాజ్

సి కె న్యూస్ చేగుంట జులై 23 రిపోటర్ (కొండి శ్రీనివాస్)మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ బడ్జెట్లో తెలంగాణకు "గాడిద గుడ్డు" తెలంగాణ నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు ఎంపీలు ఉన్నా తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లో ఏపీకి నిధులు, తెలంగాణ కు "గాడిద గుడ్డే" అన్న చందంగా కేటాయింపులు ఉన్నాయని జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డభాగ్యరాజ్ కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించాడు ప్రధాని మోదీకి ఆదాని ,అంబానీ ల మీద ఉన్న ప్రేమ "తెలంగాణ"పై లేదనడానికి ఇదే నిదర్శనం అన్నాడు మూడుసార్లు అధికారం చేపట్టిన మోడీ సర్కార్ తెలంగాణకు ఈ బడ్జెట్ లో కూడా తీరని అన్యాయం చేశారని దుయ్యబడ్డారు.

వికలాంగులను కించపరిచిన స్మిత సబర్వాల్ పై చర్య తీసుకోవాలి

వికలాంగుల జిల్లా అధ్యక్షుడు

సీ కే న్యూస్ చేగుంట జులై 23 రిపోటర్ (కొండి శ్రీనివాస్)రాష్ట్ర కమిషనర్ 2016 %ాాఔణ% చట్టం హైదరాబాద్ గారికి విషయం:వికలాంగులను కించపరిచే విదంగా పోస్ట్ పెట్టిన ఐఏఎస్ స్మిత సభర్వాల్ పై చర్య తీసుకోవాలని కోరుతూ...

ఐఏఎస్ స్మిత సభర్వాల్ వికలాంగులను కించపరిచే విదంగా ట్విట్టర్ లో పోస్ట్ పెట్టినారు.ఆమె పోస్ట్ 2016 %ాాఔణ% చట్టంలో పేర్కొన్న సమానత్వం మరియు వికలాంగుల పట్ల వివక్షతకు పూర్తి భిన్నమైంది. వికలాంగులను కించపరిచే విదంగా పోస్ట్ చేసిన ఐఏఎస్ స్మిత సభర్వాల్ పై 2016 %ాాఔణ% చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తుంది

మీర్ గియాజుద్దిన్ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి మెదక్ జిల్లా అధ్యక్షులు

చేగుంట మండలంలో డెంగ్యూ లక్షణాలు , పత్యేక శబిరం నిర్వహించిన జిల్లా అధికారులు

సి కె న్యూస్ చేగుంట జూలై 23 రిపోటర్ (కొండి శ్రీనివాస్)మెదక్ జిల్లా చేగుంట మండలం జైతు రామ్ తండాలో రాస్త ధన్ను కుటుంబం లోఉన్న మౌనిక, శంకర్ కి మాలోత్ రాందాస్ , కుటుంబం ఒకరికి డెంగీ వచ్చినట్టు మండల వైద్యఅధికారులు తెలిపారు, ఈ విషయం తెలుసుకున్న జిల్లా వైద్య అధికారి, జిల్లా మాలేరియా అధికారి నవీన్, అసిస్టెంట్ మాలేరియా ఆఫీసర్ విజేందర్, చేగుంట పిహెచ్ సి డాక్టర్ అనిల్ కుమార్,ఆధ్వర్యంలో ప్రతేక వైద్య శబిరం ఏర్పాటు చేసారు, అధికారులను వివరణ కోరగా తండా లో డెంగు వచ్చిన వారిని మెరుగైన వైద్యం కోసం ఇద్దరిని నీలోఫర్ హాస్పిటల్,ఇద్దరిని అర్ వి ఎమ్ హాస్పటల్ కి తరలించం అని అని తెలియ చేసారు

సింగరేణి కాంట్రాక్ట్ సిబ్బందికి రూ.30 లక్షల ప్రమాద బీమా.

- హెచ్ డీ ఎఫ్ సీ ద్వారా ఈ సౌకర్యం వర్తింపు.
- పొరుగు సేవల సిబ్బంది సౌకర్యార్థం కొత్తగూడెం, ఎస్టీపీపీల్లో .
- ఈఎస్ఐ ఆసుపత్రుల ఏర్పాటుకు కృషి.
- ప్రతీ ఒక్కరి ఖాతాల్లోనూ సీఎంపీఎఫ్ జమ చేసేలా చర్యలు.
- ఆగస్టు నుంచి వెబ్ పోర్టల్ ద్వారా కాంట్రాక్టు సిబ్బంది మస్టర్ల బుకింగ్.
- కాంట్రాక్టు ఉద్యోగుల సంక్షేమంపై సీఎండీ ఎన్.బలరామ్ ప్రత్యేక సమీక్ష.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), జులై 23,సింగరేణిలో పని చేస్తున్న దాదాపు 25 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భద్రతను కల్పించేందుకు వీలుగా 30 లక్షల రూపాయల ఉచిత ప్రమాద బీమా సదుపాయాన్ని వర్తింప జేస్తున్నామని... హెచ్ డీ ఎఫ్ సీ శాలరీ అకౌంట్ కలిగి ఉన్న ప్రతీ కాంట్రాక్ట్ ఉద్యోగికి ఇది అమలు జరుగుతుందని చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. మంగళవారం సింగరేణి భవన్ లో ఆయన కాంట్రాక్ట్ ఉద్యోగుల సంక్షేమం పై సంస్థ డైరెక్టర్లు, ఏరియా జీఎంల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రమాద బీమా సదుపాయం వర్తించడానికి ప్రతీ కాంట్రాక్ట్ ఉద్యోగి హెచ్ డీ ఎఫ్ సీ బ్యాంక్ లో శాలరీ అకౌంట్ కలిగి ఉండాలని.. ఈ విషయంలో ఏరియా జీఎంలు సంబంధిత కాంట్రాక్టర్ల ద్వారా వారికి అవగాహన కలిగించాలని ఆదేశించారు. ఇప్పటికే సింగరేణి ఉద్యోగుల కోసం ఎస్ బీ ఐ, యూనియన్ బ్యాంక్ల ద్వారా కోటి రూపాయల ప్రమాద బీమా పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించామని.. అలాగే కాంట్రాక్టు కార్మికుల సంక్షేమం కోసం హెచ్ డీ ఎఫ్ సీతోనూ ఒప్పందం చేసుకుని 30 లక్షల రూపాయల ప్రమాద బీమా వర్తింపజేసేలా కృషి చేయడం జరిగిందన్నారు.

అలాగే ఇతర ప్రభుత్వ రంగ బ్యాంక్ల ద్వారా రూ.50 లక్షల వరకు ప్రమాద బీమా సదుపాయాన్ని కాంట్రాక్టు ఉద్యోగులకు వర్తింప జేసేందుకు కూడా ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబ సభ్యుల సామాజిక, ఆర్థిక భద్రత చర్యల్లో భాగంగా వీటిని చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

కాంట్రాక్టు కార్మికులకు సింగరేణి ఆసుపత్రులలో వైద్య సేవలు అందిస్తున్నామని... అయితే వారి కుటుంబ సభ్యులకు, పిల్లలకు కూడా ఆరోగ్య సేవలు అందించే విషయంపై ఈఎస్ఐ (ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్) ఆసుపత్రుల ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరుగుతున్నట్లు తెలిపారు. మొదటగా కొత్తగూడెం, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం (ఎస్టీపీపీ) లలో ఈఎస్ఐ ఆసుపత్రుల ద్వారా కాంట్రాక్టు ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించేందు కు కృషి చేస్తున్నట్లు వివరించారు.

కార్మిక చట్టాలు, కోర్టు దిశా నిర్దేశం ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులందరికీ తప్పనిసరిగా పీఎఫ్, సీఎంపీఎఫ్, పింఛన్ కోసం జీతంలో కొంత రికవరీ చేసి.. కాంట్రాక్టర్ల ద్వారా అంతే మొత్తాన్ని కలిపి వారి ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుందని.. ఇది తప్పనిసరిగా అమలు జరిగేలా చూడాలన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగుల జీతాలు, పీఎఫ్, సీఎంపీఎఫ్ చెల్లింపులు సకాలంలో సంక్రమంగా జరిగేందుకు వీలుగా వారికి సంబంధించిన మస్టర్లను కూడా వెబ్ అప్లికేషన్ ద్వారా నమోదు చేసే ప్రక్రియను చేపడుతున్నట్లు ఆయన వివరించారు. వచ్చే నెల మొదటివారం నుంచి దీన్ని అమలు లోకి తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. దీనివల్ల వారి మస్టర్ల నమోదు ఆధారంగా జీతాలు , పీఎఫ్, సీఎంపీఎఫ్ చెల్లింపులు సంక్రమంగా జరిగి వారి ఖాతాల్లోకి జమ చేసే వీలుంటుందన్నారు. సమావేశంలో కొత్తగూడెం నుంచి డైరెక్టర్లు డి.సత్యనారాయణరావు (ఈ అండ్ ఎం), ఎన్.వి.కె.శ్రీనివాస్ (ఆపరేషన్స్, పర్సనల్), జి.వెంకటేశ్వరరెడ్డి, కార్పొరేట్ జీఎంలు, సింగరేణి భవన్ నుంచి జీఎం(కో ఆర్డినేషన్) జి.దేవేందర్ పాల్గొన్నారు.

స్మితా సభర్వాల్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్ మంత్రి సీతక్క ఆగ్రహం

హైదరాబాద్: దివ్యాంగులపై ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్ చేసిన వ్యాఖ్యలు తగవని మంత్రి సీతక్క అన్నారు. ఆ వ్యాఖ్యలు దివ్యాంగులను కించపరిచేలా ఉన్నాయని.. దీని వెనుక వేరే ఆలోచన కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎల్పీ కార్యాలయం వద్ద %ూా% మీడియా ప్రతినిధులతో మంత్రి చిట్చాట్ నిర్వహించారు

"స్మితా సభర్వాల్లో ప్యూడల్ భావజాలం ఉంది. ఆమె తన ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలి. ఫిజికల్ ఫిట్నెస్ దేవుడు ఇచ్చేది.. ఐఏఎస్, ఐపీఎస్ల పని వేరు. అనాధిగా ఒక మనస్తత్వం ఉన్న వారికి ఇలాంటి ఆలోచనలు వస్తాయి. ఇప్పటికైనా అలాంటివి మానుకోవాలి. ఇలాంటి వైకల్యం గురించి ఆలోచించే వారికే మానసిక వైకల్యం ఉంటుంది. దివ్యాంగులుగా ఉన్న ఎంతోమంది గొప్ప స్థానాలకు వెళ్లారు. ఇతరుల సమర్థతను గుర్తించాలి. ఈ విషయం సీఎం రేవంత్రెడ్డి దృష్టికి వెళ్లి ఉంటుంది. నేను కూడా తీసుకెళ్తాను" అని సీతక్క తెలిపారు.

బొగత జలపాతం లో యువకుడి మృతి

సి కె న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని చీకుపల్లి బొగత జలపాతం లోయలో పడి యువకుడు మృతిచెందిన సంఘటన మంగళవారం జరిగింది. వరంగల్ జిల్లా ఏనుమాముల మార్కెట్ సుందరయ్య నగర్ గ్రామానికి చెందిన బొనగాని జస్వంత్ (19) అనే యువకుడు తన తోటి మిత్రులైన సాయి కిరణ్, నాగేంద్ర, సుశాంత్, వంశీ, గౌస్ కలిసి చీకుపల్లి బొగతను సందర్శించడానికి వచ్చారు.బొగత అందాలను తిలకించిన వీరు బొగతలో స్నానం చేసేందుకు దిగారు.వరద ఉద్ధృతి ఎక్కువగా ఉండడంతో జస్వంత్ నీటమునిగి గల్లంతయ్యాడు.

ఈ విషయం తెలుసుకున్న వెంకటాపురం సీఐ బండార్ కుమార్, వెంకటాపురం ఎస్సై తిరుపతి సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టగా యువకుడి మృతదేహం లభ్యమైనది. ఈ యువకుడు వాగ్దేవి కళాశాలలో బీటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. తోటి మిత్రులతో కలిసివచ్చి కానరాని లోకాలకు వెళ్లిపోవడంతో స్నేహితులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

భద్రాచలం గుడి సమీపంలో గుర్తు తెలియని మగ శవం లభ్యం.



భద్రాచలం టౌన్ ఎస్ఐ.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), జూలై 23,భద్రాచలం గుడి సమీపంలో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి చనిపోయి ఉండి అతని వయస్సు సుమారుగా 60 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల మధ్యలో కలిగి ఉండి చామనచ్చాయా శరీర రంగు కలిగి తెలుపు రంగు జుట్టు మరియు తెలుపు రంగు గడ్డం కలిగి ఉండి కాషాయ రంగు చొక్కాని ధరించి మరియు గడల లుంగీ తో ఉన్నాడు ఇతను గత కొంత కాలం నుండి గుడి సమీపంలో బిక్షాటన చేస్తూ గుడి పరిసర ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు ఎవరు అయినా పైన పేర్కొన్న వ్యక్తి యొక్క తాలూకా కుటుంబ సభ్యులు కానీ, బంధువులు అతనికి కావాల్సిన స్నేహితులు కానీ గుర్తు పట్టిన యెడల భద్రాచలం పోలీస్ స్టేషన్ యొక్క క్రింది నెంబర్ ని సంప్రదించగలరు మనవి ఫోన్ నెం: 8712682106

యాశిక అందాల దాడి తట్టుకోగలమా

హైదరాబాద్ పెన్ పవర్: బుల్లితెర -వెండి తెర నటి యాషిక ఆనంద్ సుపరిచితమే. అమ్మడు రెండు చోట్లా దున్నేస్తుంది. సినిమాలు సినిమాలే...సీరియల్స్ సీరియల్సే అంటూ రెండు చేతులా సంపాదనే. ప్రస్తుతం అమ్మడి ఖాతాలో చాలా సినిమాలున్నాయి. అలాగని సోషల్ మీడియాని లైట్ తీసుకోలేదు. ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఫోటోలతో యువతని ఆకర్షిస్తునే ఉంది. ఇన్ స్టా వేదికగా గ్లామర్ పరంగా తనదైన ముద్ర ఎప్పుడో వేసింది.

ఇప్పటికీ వేస్తూనే ఉంది. యాషిక నుంచి ఎలాంటి ఫోటో లీకైనా! లక్షల్లో వ్యూస్ రావాల్సిందే. ఆ రేంజ్ లో ఒంపుసొంపులతో అదరగొడుతుంది. తాజాగా మరో టెం...గ్ ఫోటోతో నెట్టింట్లోకి వచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా తెలుపు వర్ణం డిజైన్ లో సెగలు పుట్టించే ఫోటోతో కుర్రాళ్లని కవ్వించేస్తుంది. అమ్మడి చబ్బీ ఫోజుకి అంతా ఫిదా అవతున్నారు. యశిక ముస్తాబైన విధానం.. నెక్ పై పూసల దండ..చేతికి ఎంపిక చేసుకున్న గాజులు అమ్మడిని మరింత అందంగా తీర్చిదిద్దాయి.

ప్రస్తుతం ఈ ఫోటో అంతార్జాలంలో వైరల్ గా మారింది. యశిక బ్యూటీకి యువత ఫిదా అవుతుంది. అమ్మడికి కోలీవుడ్ నుంచే వీరాభిమానులున్నారకుంటే

పొరబడినట్లే..అంతకు మించిన ఫాలోయింగ్ టాలీవుడ్ లోనూ ఉంది. బ్యూటీ %--%నోటా%--% సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. కానీ ఆ సినిమా ఆశించిన ఫలితాన్ని సాధించలేదు. ఆ తర్వాత ఇక్కడ అవకాశాలు రాలేదు.

ప్రస్తుతం కోలీవుడ్ లో ఫుల్ బిజీగా ఉంది. ఏడేళ్ల కెరీర్ లో ఏన్నడు లేనంత బిజీగా సినిమాలు చేస్తోంది. ప్రస్తుతం ఆరు సినిమాలు సెట్స్ లో ఉన్నాయి. కొత్త ప్రాజెక్ట్ లు లైన్ లోకి తెస్తోంది. ఛాన్స్ ఇస్తే మళ్లీ టాలీవుడ్ లో కి కంబ్యాక్ అవ్వాలని ప్రయత్నాలు చేస్తుంది. కానీ ఆ ఛాన్స్ మాత్రం రావడం లేదు.

సాంప్రదాయ చీరలో మాళవిక చూడముచ్చటగా ఉంది

చిట్టి గౌనులో సుహానా హొయలు

హైదరాబాద్ పెన్ పవర్: జోయా అక్తర్ 'ది ఆర్చీస్' నెట్ ఫ్లిక్స్‌లో స్ట్రీమింగుకి రెడీ అవుతున్న సంగతి తెలిసిందే. సమయం దగ్గర పడుతున్న కొద్దీ ఇందులో నటించిన నటవారసులు సుహానాఖాన్-ఖుషీ కపూర్-అగస్త్య నందా తదితరులు ప్రమోషన్స్ అదరగొడుతున్నారు. ఇప్పటికే సుహానా ఖాన్ వరుస ఫోటోషూట్లు అంతర్జాలాన్ని హీటెక్కిస్తున్నాయి. ఖాన్ డాటర్ ఇంటర్వ్యూల్లో ఎంతో తెలివిగా మాట్లాడుతోంది. ఆలియా భట్ లాంటి ఇమేజ్ ఉన్న స్టార్ ని పొగిడేసి మీడియా అటెన్షన్ ని తనవైపునకు తిప్పేసుకుంది. రకరకాల కారణాలతో ది ఆర్చీస్ కి ప్రమోషన్ తగ్గకుండా చేయడంలో సుహానా పెద్ద సక్సెసైంది.

ఇంతలోనే ఇప్పుడు సుహానా కొత్త ఫోటోషూట్ హాట్ టాపిక్ గా మారింది. డార్క్ నేవీ బ్లూ మిడ్డీలో సుహానా అమాంతం హీట్ పెంచేసింది. చిట్టి గౌనులో సుహానా థై సొగసుల ఎలివేషన్ యువతరంలో చర్చగా మారింది. ది ఆర్చీస్ లో తన పాత్ర ప్రవర్తనకు తగ్గట్టుగానే, విభిన్నమైన టీనేజ్ టెంప్టేషన్ దుస్తులను ఫోటోషూట్ల కోసం సుహానా ఎంపిక చేసుకుంటోంది. గ్లామర్ ఎలివేషన్ కి ఆస్కారం ఉన్న అల్ట్రా మోడ్రన్ ఔట్ ఫిట్ లోను సుహానా ఎంతో సౌకర్యంగా కనిపిస్తోంది. ఇప్పటికే తండ్రికి తగ్గ తనయగా గ్లామ్ అండ్ గ్లిజ్ ప్రపంచంలో నెమ్మదిగా ఎలా దూసుకెళ్లాలో నేర్చేసుకుంటోంది. ప్రస్తుతం సుహానా మిడీ లుక్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. జోయా అక్తర్ చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్న సుహానా ఖాన్, వేదంగ్ రైనా, ఖుషీ కపూర్, అగస్త్య నందా, డాట్, యువరాజ్ మెండా, మిహిర్ అహుజా ఇటీవల ప్రమోషన్స్ కోసం ఎటువంటి అవకాశాన్ని విడిచిపెట్టడం లేదు. ఈ యువతరం నటీనటులు సోషల్ మీడియాల్లో ఎంతో యాక్టివ్ గా ప్రమోషన్స్ సాగిస్తున్నారు. టీవీ చానెళ్ల లైవ్ లు, న్యూస్ పేపర్ల ఇంటర్వ్యూలకు అనుకూలంగా ఉన్నారు. ఇక ది ఆర్చీస్ తోనే సుహానా ఖాన్, వేదాంత్ గాయకులుగా అరంగేట్రం చేయడం చర్చనీయాంశంగా మారింది.

అతడితో ప్రేమలో పడిందా?

ది ఆర్చీస్ నెట్ ఫ్లిక్స్ సిరీస్ లో నటిస్తున్న క్రమంలో కోస్టార్ అగస్త్య నందాతో ఖాన్ డాటర్ సుహానా ఖాన్ ఎంతో సన్నిహితంగా మెలగడం రకరకాల చర్చలకు తావిచ్చింది. అగస్త్య-సుహానా జంట ప్రేమించుకుంటున్నారని ఇద్దరూ ఒకరిని విడికి ఒకరు ఉండలేకపోతున్నారని, ఈ ఇద్దరి ప్రేమాయణం ఇంట్లో కూడా తెలుసు, కాబట్టి వారికి కూడా ఇష్టమేనని కూడా ప్రచారం సాగింది. అయితే ఈ జంట ఇతర జంటల్లానే తమ ప్రేమాయణాన్ని అంగీకరించలేదు. అలాగని తిరస్కరంచనూ లేదు.

నేహా మాలిక్: ఆమె ఆకర్షణతో హృదయాలను మండించడం